

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 18-11-2022 సంపుటి : 04 సంచిక : 78 పేజీలు : 4 వెల : రూ 3-00

## రైల్వేలో మానవ రహిత సిగ్నలింగ్ వ్యవస్థ

అమరావతి: రైలు ప్రమాదాలను నివారించే దిశగా త్వరలోనే ఆధునిక అన్‌మేన్డ్ ఆటోమేషన్ సిగ్నలింగ్ వ్యవస్థను రైల్వే శాఖ ప్రవేశపెట్టబోతోంది. దశాబ్దాలుగా ఉన్న సంప్రదాయ సిగ్నలింగ్ వ్యవస్థ స్థానంలో 'ఇండీజినస్ కమ్యూనికేషన్ బేస్డ్ ట్రెయిన్ కంట్రోల్ సిస్టమ్ (ఐ-సీబీటీసీ) విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది .భారతీయ రైల్వే దశాబ్దాలుగా సంప్రదాయ సిగ్నలింగ్ వ్యవస్థనే కొనసాగిస్తోంది. ట్రాక్ సర్క్యూట్లు, యాక్సెల్ కౌంటర్ల ద్వారా రైళ్ల




గమనాన్ని తెలుసుకుంటూ రంగుల లైట్ల ద్వారా రైళ్ల లోకో పైలట్లకు సిగ్నల్స్ తెలిపే విధానాన్ని అనుసరిస్తోంది. రైళ్ల గమనాన్ని తెలుసుకోడానికి, నియంత్రించడానికి ఈ విధానం సరైనదే. కానీ.. మన దేశంలోని 68,103 కి.మీ. పొడవైన రైల్వే ట్రాక్‌లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోడానికి ప్రస్తుత వ్యవస్థ సరిపోవడం లేదు. అందుకే ప్రస్తుత సిగ్నలింగ్ స్థానంలో ఐ-సీబీటీసీ పేరుతో పూర్తిగా మానవ రహిత సిగ్నలింగ్ వ్యవస్థను రూపొందించనుంది.

## ఉద్యోగుల కంటే ప్రజల సమస్యలే మాకు ముఖ్యం: మంత్రి బొత్స

అమరావతి: ప్రభుత్వానికి ఉద్యోగుల కంటే రాష్ట్రంలోని కోట్ల మంది ప్రజల సమస్యలే ముఖ్యమని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు.ఉద్యోగుల సమస్యలు ఎప్పుడూ ఉంటాయని, వారికి తీరే కోరికలు ఉంటే మంచిదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారుగా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి బొత్స, ప్రభుత్వ సలహాదారుల సజ్జల రామకృష్ణారెడ్డి సచివాలయంలో ఉద్యోగులతో సమావేశమయ్యారు. పీఆర్సీ వల్ల ఉద్యోగులకు నష్టం జరిగిందంటూ ప్రచారం చేయటం సరికాదన్నారు.ఉద్యోగులతో చర్చించాకే పీఆర్సీపై ఉత్తర్వులు వచ్చాయని వెల్లడించారు. 12వ పీఆర్సీ వేయమని కోరడం తప్పు కాదన్న మంత్రి.. ఉద్యోగులకు జీతాల రూపంలో ప్రభుత్వం రూ.80వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందని వివరించారు. ఉద్యోగులు కొన్ని అంశాలపై కోర్టులకు వెళ్లటం వల్ల ప్రభుత్వానికి ఇబ్బందేమీ లేదని, కోర్టు నిర్ణయం ప్రకారం ముందుకెళితే ఉద్యోగులకే సమస్య అని మంత్రి బొత్స వివరించారు.



## ఏపీ అంటేనే పెట్టుబడిదారులు భయపడే పరిస్థితి తెచ్చారు: చంద్రబాబు



ఆదోని: ఏపీలో అభివృద్ధి పూర్తిగా ఆగి అవినీతి పెరిగిపోయిందని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. రాష్ట్రం బాగుప డాలంటే తెదేపా పాలన అవసరమని ఆయన పునరుద్ఘాటించారు.కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఆదోనిలో నిర్వహిం చిన రోడ్‌షోలో చంద్రబాబు మాట్లా డారు."రాష్ట్రంలో అన్నింటిపైనా ఛార్జీల మోత మోగిస్తున్నారు. ఆఖరికి చెత్త పైనా పన్ను వేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూకబ్జాలే. ఎక్కడా ఇసుక దొరికే పరిస్థితి లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు. నాసిరకం మద్యం విక్రయిస్తూ పేదల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. ఈడీ దాడులు చేస్తారనే భయంతోనే జగన్ వైన్ షాప్‌ల్లో ఆన్‌లైన్ ద్వారా డబ్బులు తీసుకోవడం లేదు. రాష్ట్రంలో ఇసుక, మద్యం దందాలు పెరిగిపోయాయి. నాసీరకం పత్తి విత్తనాలతో రైతులు నిండా మునిగారు. ఒకే రాజధాని కావాలని ఆదోని ప్రజలు చెబుతున్న విషయం తాడేపల్లిలో ఉన్న జగన్.. పేటీఎమ్ బ్యాచ్ చూడాలి. జగన్‌కు దమ్ముంటే ఆదోని వచ్చి 3 రాజధా నుల గురించి అడగాలి.రాష్ట్రంలో పేదలకు ఉపయోగపడే అన్న క్యాంటీన్లు తీసేశారు. మొత్తం 150 అన్న క్యాంటీన్లను తీసేసి.. ప్రజల కడుపు కొట్టారు. తమిళనాడులో అమ్మా క్యాంటిన్ కంటిన్యూ చేస్తానని అక్కడి సీఎం స్టాలిన్ తెలిపారు. తెదేపా అధికారం లోకి రాగానే ప్రతి మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేస్తాను. అభివృద్ధిలో ఏపీ చివరి స్థానంలో ఉంది. డబ్బులు సంపాదించే మార్గం నాకు తెలుసు. ఆస్తులు తాకట్టు పెట్టే మార్గం జగన్‌కు తెలుసు. నాపై కేసు పెట్టేందుకు రాజశేఖర్ రెడ్డి కూడా సాహసించలేదు. ఆదోని ఎమ్మెల్యే కేసులు పెట్టి ఏం చేస్తారు. నన్నే భయపెట్టాలని చూస్తున్నారు. ప్రజలకు తప్ప నేనెవరికీ భయపడను.కొన్ని ఛానళ్ల ప్రసారాలు రాకుండా చేస్తున్నారు. మనకు నచ్చిన ఛానళ్లను చూసే హక్కు మనకుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఏపీని నేర రాష్ట్రంగా చేయాలని చూస్తున్నారు. వైకాపా పాలనలో నిరుద్యోగులు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. నిరుద్యోగులకు నేను ఐటీ ఆయుధాన్ని ఇచ్చా. విద్యా విప్లవం తీసుకొచ్చాను.

## తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగానికి అంతా సిద్ధం

శ్రీహరికోట: దేశంలో తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగానికి అంతా సిద్ధమైంది. ఇప్పటివరకు ఇస్రో తయారుచేసిన రాకెట్లను ప్రయోగించడం మాత్రమే మనం చూశాం. కానీ మొదటిసారిగా ఓ ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన రాకెట్ నింగిలోకి దూసుకెళ్లడానికి రెడీగా ఉంది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ప్రయోగించనున్నారు. హైదరాబాద్ కి చెందిన స్పేస్ స్టార్టప్ అయిన స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన ఈ రాకెట్‌కు విక్రమ్-ఎస్ అని నామరకణం చేశారు. కాగా, దీనిని



ఈ నెల 12నే ప్రయోగించాల్సి ఉండగా, వాతావరణం అనుకూలించకపోవడంతో శాస్త్రవేత్తలు వాయిదావేస్తూ వస్తున్నాయి. అయితే నవంబర్ 18న ఈ రాకెట్‌ను నింగిలోకి పంపించాలని తాజాగా నిర్ణయించారు.ఇది రెండు భారతీయ, ఒక విదేశీ పేలోడ్లను కక్షలోకి తీసుకెళ్లనుంది. వాటిలో భారత్, అమెరికా, సింగపూర్, ఇండోనేషియాకు చెందిన విద్యార్థులు అభివృద్ధి చేసిన 2.5 కిలోల పేలోడ్ అయిన ఫన్-శాట్, చెన్నైకి చెందిన ఏరోస్పేస్ స్టార్టప్ స్పేస్ కిడ్జ్ ఉన్నాయి. ఈ మిషన్ ద్వారా దేశంలో అంతరిక్షంలోకి రాకెట్‌ను ప్రయోగించిన తొలి ప్రైవేట్ అంతరిక్ష సంస్థగా స్కైరూట్ అవతరించనుంది.

## ఉద్యోగులకు సీఎం జగన్ ఆ విషయాన్ని స్పష్టంగా చెప్పారు: సజ్జల

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టిలో ఉద్యోగులంతా సమానమే అని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.గత ప్రభుత్వాలు ఉద్యోగులను వాడుకోవాలనే ధోరణిని కనబరిచాయని పేర్కొన్నారు. ఉద్యోగులకు రాజకీయాలు వద్దని సీఎం స్పష్టంగా చెప్పారు.పథకాల అమలులో మంచి ఫలితాలు రావాలంటే ఉద్యోగుల పాత్ర ముఖ్యమని తెలిపారు. ఉద్యోగులను రాజకీయాలకు వాడుకునే ఉద్దేశం మాకు లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉద్యోగులు భాగస్వామ్యం కావాలి అని సజ్జల రామకృష్ణారెడ్డి కోరారు.



## 'ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు.. వీధి రౌడీలా మాట్లాడుతున్నారు'

అమరావతి: చంద్రబాబు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మండిపడ్డారు. గురువారం ఆయన సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పాఠశాలలు మూసివేశారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు."వైఎస్ జగన్ సీఎం అయ్యాక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. కోవిడ్ సమయంలోనూ కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చాయి. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో 34 వేల ఉద్యోగాలు ఇస్తే మేం లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించాం. ఏం చెప్పినా ప్రజలు నమ్మేస్తారని బాబు అనుకుంటున్నారు' అంటూ మంత్రి దుయ్యబట్టారు."8 రాష్ట్రాల్లో రాజధానిలో కాకుండా హైకోర్టులు వేరే ప్రాంతాల్లో ఉన్నాయి. రాయలసీమలో కోర్టు పెడతామంటే వద్దంటున్నారు" అని మంత్రి దుయ్యబట్టారు. రాయలసీమలో పుట్టిన చంద్రబాబు ఇలా అడ్డుకోవడం సిగ్గు చేటు. రాయలసీమకు చంద్రబాబు ఏం మేలు చేశారో చెప్పాలి. అప్పులపైనా చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబుతో పోలిస్తే మేం తక్కువ అప్పులే చేశాం. చంద్రబాబు వీధి రౌడీలా మాట్లాడుతున్నారు" అని మంత్రి బుగ్గన నిప్పులు చెరిగారు."గెలిపిస్తేనే రాజకీయాల్లో ఉంటానని చంద్రబాబు బెదిరిస్తున్నాడు. 2019లో ఓడించారుగా ఇంకా ఎందుకు రాజకీయాల్లో ఉన్నారు. చంద్రబాబు కర్నూలులో ఏమి మాట్లాడారో అర్థం కాలేదు. ఎన్టీఆర్, హరికృష్ణల జీవితాలను కూల్చిన చరిత్ర చంద్రబాబుది. 73 ఏళ్ల వయస్సులో ఏంటి మాటలు. చంద్రబాబు పూర్తిగా ఫ్రస్టేషన్‌తో ఉన్నారు" అని మంత్రి అన్నారు.




## 'చంద్రబాబు ఎప్పుడు ఏ పార్టీ జెండా మోస్తారో తెలియని పరిస్థితి'

తిరుపతి జిల్లా: పుత్తూరు మండలం పరమేశ్వర మంగళంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేశారు. నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.అనంతరం ఆర్కే రోజా మీడియాతో మాట్లాడుతూ, 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఏమీ చేయలేదని మండిపడ్డారు. చంద్రబాబు ఆనాడు ఎన్టీఆర్‌ను కన్నీళ్లు పెట్టించారని, చంద్రబాబు ఎప్పుడు ఏ పార్టీ జెండా మోస్తారో తెలియని పరిస్థితి అని దుయ్యబట్టారు. మేనిఫెస్టో హామీలు నెరవేర్చని బాబు మళ్లీ అవకాశం ఇవ్వమంటున్నారని ఆమె ధ్వజమెత్తారు.



## సిట్ ఏర్పాటుపై సుప్రీంలో ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వ్

ఢిల్లీ: ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలో భూముల కొనుగోళ్లు, గత ప్రభుత్వ విధాన నిర్ణయాలపై సిట్ ఏర్పాటు అంశంలో సుప్రీంకోర్టులో వాదనలు ముగిశాయి.ఈ విషయంలో రాష్ట్ర హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయాలంటూ ఏపీ ప్రభుత్వం గతంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. వాదనలను ముగించి తీర్పును రిజర్వ్ చేసింది.గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న విధాన నిర్ణయాలు, ఆర్థిక, ఇతర అంశాలపై వైకాపా ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 21న సిట్ ఏర్పాటు చేసింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. సిట్ ఏర్పాటుపై స్టే విధించింది. హైకోర్టు ఆదేశాలను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇరు పక్షాల వాదనలు విన్న సర్వోన్నత న్యాయస్థానం.. తీర్పును రిజర్వులో ఉంచింది.



# సంపాదకీయం

శుక్రవారం 18-11-2022

## ఏళ్లలో తగ్గిన 62 శాతం స్పెర్మ్ కౌంట్

ప్రపంచవ్యాప్తంగా భారత్ సహా పలు దేశాల్లో గత కొన్నేళ్లగా వీర్య పుష్టి గణనీయంగా తగ్గుతున్నట్లు అంతర్జాతీయ పరిశోధకుల బృందం అధ్యయనంలో వెల్లడయ్యింది. ఇది కేవలం మానవ పునరుత్పత్తి లోపంగానే కాకుండా పురుషుల ఆరోగ్య కోణంలోనూ చూడాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వీర్య పుష్టి తగ్గితే.. దీర్ఘకాలిక వ్యాధులు, టెస్టోస్టిరాన్ క్యాన్సర్, జీవితకాలంలో తగ్గుదల వంటి ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఈ క్షీణతను ఆధునిక పర్యావరణ పరిస్థితులు, జీవనశైలి పరంగా ప్రపంచ సంక్షోభంగా పరిశోధకులు వ్యాఖ్యానించారు. మానవ జాతి మనుగడపై దీని విస్తృత ప్రభావం ఉంటుందని అభిప్రాయపడ్డారు. షాన్నా స్వాన్‌తో కలిసి చేసిన అధ్యయనానికి ఇజ్రాయెల్‌లోని జెరూసలేంకు చెందిన హిబ్రూ యూనివర్శిటీకి ప్రొఫెసర్. హగై లెవిన్ చెప్పారు. వీరి పరిశోధన ప్రకారం, 1973 నుండి ప్రపంచవ్యాప్తంగా పురుషుల్లో వీర్యకణాల వృద్ధి 62 శాతం క్షీణించింది. 1973 నుంచి 2011 మధ్యకాలంలో అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో పురుషులలో స్పెర్మ్ కౌంట్ 50శాతం కంటే ఎక్కువ పడిపోయింది. 53 దేశాలలో చేపట్టిన ఈ అధ్యయనం ఫలితాలను "హ్యూమన్ రీప్రొడక్షన్ అప్‌డేట్'' జర్నల్‌లో మంగళవారం ప్రచురించారు. గతంలో సమీక్షించని ప్రాంతాలు ప్రత్యేకంగా దక్షిణ అమెరికా, ఆసియా, ఆఫ్రికాలోని పురుషుల స్పెర్మ్ కౌంట్ క్షీణతపై ఇది దృష్టి సారించింది. అదనంగా 2011–2018 మధ్య ఏడేళ్ల డేటా కూడా ఇందులో ఉంది. ఉత్తర అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియాలోని పురుషుల్లో గతం కంటే స్పెర్మ్ కౌంట్ , వీర్య కేంద్రీకరణలలో గణనీయమైన క్షీణత ఉందని డేటా వెల్లడించింది. 'అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతదేశంలోనూ వేగవంతమైన, స్థిరమైన క్షీణత ఉందని మా నిశ్చితాభిప్రాయం. మిగతా దేశాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది' అని ఇజ్రాయెల్‌లోని జెరూసలేంకు చెందిన ఇజ్రాయేల్‌లోని హీబ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్ హగాయ్ లెవిన్ తెలిపారు. 'మొత్తంగా గత 46 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా 62 శాతం స్పెర్మ్ కౌంట్ తగ్గింది. ఇటీవలి సంవత్సరాల్లో ఈ తగ్గుదల వేగం మరింత పెరిగింది' అని ఆయన వివరించారు. అయితే, క్షీణతకు కారణాలు ఏమిటన్న దానిపై మాత్రం ఈ అధ్యయనం దృష్టిసారించలేదు. 'జీవనశైలి ఎంపిక, పర్యావరణంలో రసాయనాల పెరుగుదల ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి' అని లెవిన్ అభిప్రాయపడ్డారు. ప్రపంచ దేశాలు ఈ సమస్యపై తక్షణం స్పందించాలని తాము కోరుతున్నట్లు ఆయన తెలిపారు. "మా అధ్యయనం బొగ్గు గనిలో కానరీగా పనిచేస్తాయి.. మన చేతుల్లో ఒక తీవ్రమైన సమస్య ఉంది.. అది తగ్గించకపోతే, మానవజాతి మనుగడకు ముప్పు వాటిల్లుతుంది.. అన్ని జాతుల కోసం ఆరోగ్యకరమైన వాతావరణాలను ప్రోత్సహించి.. మన పునరుత్పత్తి ఆరోగ్యానికి ముప్పు కలిగించే కారకాలను తగ్గించడానికి తక్షణవే ప్రపంచ చర్య కోసం పిలుపునిస్తున్నాం" అని వివరించారు. కాలక్రమేణా జనాభాను అనుసరించి భారతదేశంలో ప్రత్యేక అధ్యయనం జరగాలని శాస్త్రవేత్త పేర్కొన్నారు. అయితే, భారత్‌లో ధోరణి భిన్నంగా ఉందని భావించడానికి ఎటువంటి కారణం లేదు అన్నారాయన. అమెరికాలోని మౌంట్ సినాయ్‌లో ఇకాన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ షాన్నా స్వాన్ మాట్లాడుతూ.. తక్కువ స్పెర్మ్ కౌంట్ పురుషుల సంతానోత్పత్తిని ప్రభావితం చేయడమే కాకుండా సాధారణంగా పురుషుల ఆరోగ్యానికి తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది.. ఇతర ప్రతికూల ధోరణులతో ముడిపడి ఉందని నొక్కి చెప్పారు. సిండ్రోమ్. "మా రిసెర్చ్ పేపర్‌లో పేర్కొన్నట్టుగా ప్రతి సంవత్సరం పురుషుల స్పెర్మ్ కేంద్రీకరణ, మొత్తం స్పెర్మ్ కౌంట్ క్షీణత 1 శాతం కంటే ఎక్కువ ఉండటం వల్ల టెస్టిక్యులర్ కేన్సర్, హార్మోన్ల అసమతౌల్యత, జననేంద్రియ పుట్టుక లోపాలు, స్త్రీ పునరుత్పత్తి ఆరోగ్యం క్షీణించడం వంటి ఇతర పురుషుల ఆరోగ్య ఫలితాలలో ప్రతికూల ధోరణులకు అనుగుణంగా ఉంటాయి" స్వాన్ పేర్కొన్నారు.

## వైసీపీలో చౌదరి నేతలకు భలే..భలే

కాకినాడ, నవంబర్ 17, వైసీపీలో కమ్మ సామాజిక వర్గానికి డిమాండు పెరుగుతుంది. ప్రస్తుతం వైఎస్సార్ పార్టీలో రెడ్డి సామాజిక వర్గం పెత్తనం చెలాయిస్తుంది. అయితే టీడీపీ హయంలో చక్రం తిప్పిన కమ్మ సామాజిక వర్గం నేతలు ప్రస్తుతం మౌనంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో కమ్మ సామాజిక వర్గానికి కూడా కొన్నిచోట్ల అవకాశం ఇస్తే మంచి ఊపు వస్తుందనే ఆలోచనలో వైసీపీ పెద్దలు పడ్డారు. ఇలా చేయడం వల్ల సహజంగా కమ్మ సామాజిక వర్గానికి డబ్బులు ఖర్చుపెట్టుకునే స్థోమత ఉంటుంది. అంతేకాక నియోజకవర్గంలో అనేక మంది ఉప కులాల వారు వీరికి అనుకూలంగా ఉంటారు. దీంతో వీరు గెలుపు కోసం కష్ట పడాల్సిన అవసరం లేదని భావిస్తున్నారు. దీంతో కమ్మ సామాజిక వర్గాన్ని దగ్గరకు చేర్చుకుంటే అదే సామాజికవర్గం అయిన చంద్రబాబును గట్టిగా ఢీకొనడానికి అవకాశం ఉంటుందనే ఆలోచనలో ఉన్నారు. అటు వైసీపీపై రెడ్డిల పార్టీ అనే ముద్ర కూడా పోతుందని భావిస్తున్నారు. దీంతో ఈ ప్రయోగానికి తూర్పు గోదావరి జిల్లాను వేదికగా తీసుకొనున్నారు. ఇక్కడ బలమైన కమ్మ నాయకుడికి సీటు ఇస్తే మంచి పరిణామాలుంటాయని వారి ఆలోచన. ఇక విషయానికొస్తే అందులో కమ్మ సామాజిక వర్గం కూడా సాంప్రదాయ సీట్లు కావాలని పట్టుబడుతున్నారు. పూర్వం నుంచి కమ్మ వారి కోసమే కేటాయించే సీట్లను మద్యలోవేరేవారికి ఇవ్వడం సబబుకాదని ఈ సారైనా కమ్మ సామాజిక వర్గానికి ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మాజీ పార్లమెంటు సభ్యుడు, రామచంద్రపురం నియోజకర్గానికి చెందిన చిట్టూరి రవీంద్రను ఈసారి రాజానగరం వైసీపీ నుంచి పోటీ చేయిం చేందుకు పార్టీ ప్రణాళిక రచిస్తుంది. ఈ మేరకు కాకినాడ శాసన సభ్యుడు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. చిట్టూరి రవీంద్ర సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. రాజమండ్రి పార్లమెంటు సభ్యుడిగా పని చేశారు. అధిష్టానంలో మంచి పట్టు ఉన్న నాయకుడిగా పేరు పొందారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ పలచన అవ్వడంతో రవీంద్ర స్లో అయ్యారు. తర్వాత ఆయన టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. 2009లో కొత్తగా ఏర్పడిన రాజానగరం నియోజకవర్గంలో ఆయన అనేక సేవా కార్యక్రమాల చేస్తున్నారు. ప్రజలకు చేరువ అవుతున్నారు. వివాద రహితుడిగా పేరుంది. ఈ నేపథ్యంలో కాకినాడ సిటీ శాసన సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి కన్ను పడింది. కమ్మ సామాజిక వర్గాన్ని అక్కున చేర్చుకునే ప్రయత్నంలో భాగంగా చిట్టూరి రవీంద్రకు రాజా నగరం సీటు ఇస్తే బాగుంటుందనే ఆలోచనలో పడ్డారు. విషయం ఆయన అదిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం రాజానగరం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న జక్కంపూడి రాజాను రాజమండ్రి సిటీకి పంపే ఆలోచనలో ఉన్నట్లు సమాచారటీడీపీ విషయానికొస్తే కమ్మ వారి పరిస్థితి ఏంటీ అని ప్రశ్న వస్తుంది. ప్రస్తుతం జనసేన, టీడీపీ కలయికలో నియోజకవర్గాల్లో అనువైన వారికి సీట్లు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారు. కమ్మ సామాజిక వర్గం పార్టీకి అండగా ఉన్నా వచ్చే ఎన్నికల్లో సీట్లు కోసం వారు కూడా చేతులు చాస్తున్నారు. ఎంతైనా తమ పార్టీ కదా, తమకు కూడా అవకాశం ఉంటుందంటూ చెప్పుకు వస్తున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పెద్దాపురం సీటు ఈసారి ఎలాగైనా కమ్మ వారికి ఇవ్వాలని పట్టు బడుతున్నారు. ప్రస్తుతం అక్కడ మాజీ హోం మంత్రి నిమ్మకాలయ చినరాజప్ప ప్రాతినిథ్యం వహిస్తున్నారు. గతంలో ఈసీటు నుంచి బొడ్డు భాస్కరరామారావు అనేక పర్యాయాలు పోటీ చేశారు. ఈసారి కూడా సాంప్రదాయ బద్దంగా కమ్మ వారికే ఇవ్వాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా గుణ్ణం చంద్రమౌళి రేసులో ఉన్నారు. చంద్రమౌళికి అదిష్టానంలో మంచి గుర్తింపు ఉంది. అంతేగాక నియోజకవర్గంలో కూడా పట్టు ఉంది. నిత్యం ప్రజలతో తలలో నాలుకగా ఉంటున్నారు. ఇటీవల పలు సంస్థలు చేసిన సర్వేలో చంద్రమౌళి పేరు ప్రస్తావన ప్రత్యేకంగా వచ్చింది. దీంతో కమ్మ సామాజిక వర్గానికి ఇవ్వదలిస్తే మౌళికి ఇస్తారనే ప్రచారం జరుగుతుంది.

## తునిలో తమ్ముళ్ల గెలుపునకు దారేదీ

రాజమండ్రి, నవంబర్ 17, గత మూడు ఎన్నికల్లో ఒక్కసారి కూడా విజయ ధ్వని వినిపించలేదట. సీనియర్ కృష్ణుడు వల్ల కాకపోతే సీరియస్ ఫైట్ ఇవ్వడానికి జూనియర్ కృష్ణుడ్ని దించినా లాభం లేకపోయిందట. తుని అసెంబ్లీ సీటులో వరుసగా మూడుసార్లు సైకిల్‌కి పంక్చర్ అయింది. అన్న, టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడి ఓటమి తర్వాత ఆయన తమ్ముడు కృష్ణుడు రంగంలోకి దిగినా ప్రయోజనం కనిపించలేదట. రెండుసార్లు టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన కృష్ణుడు ఓటమి పాలవడంతో టీడీపీ పరిస్థితి అయోమయం గందరగోళంగా ఉందంటున్నారు తెలుగు తమ్ముళ్లు. దీంతో ఏమీ శాయవలె అంటూ ఇప్పుడు టీడీపీ అధిష్టానం ఆలోచిస్తోందని సమాచారం. తునిలో పోటీ చేయడానికి బలమైన అభ్యర్థి కావలెను అంటోందిట టీడీపీ. కాకినాడ జిల్లా తుని అసెంబ్లీ నియోజకవర్గం ఒకప్పుడు టీడీపీకి కంచుకోట అని చెబుతారు. అయితే గత మూడు పర్యాయాలుగా తునిలో టీడీపీ ఓటమి పాలవుతూ వస్తోంది. 2009 లో టీడీపీ తరఫున పోటీకి దిగిన యనమల రామకృష్ణుడుపై అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి రాజా అశోక్‌బాబు గెలుపొందారు. 2014,2019 లో టీడీపీ అభ్యర్థి యనమల కృష్ణుడు పై వైస్సార్సీపీ అభ్యర్థి దాడిశెట్టి రాజా విజయం సాధించారు. దీంతో రాబోయే ఎన్నికల్లో తప్పనిసరిగా తునిలో జెండా ఎగరెయ్యాలని టీడీపీ అధిష్టానం పావులు కదుపుతోందట. ఆ దిశగా కార్యాచరణ మొదలుపెట్టిందని తెలుగు తమ్ముళ్లు చెబుతున్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితుల గురించి రహస్య నివేదికలు తెప్పించుకుంటోందిట టీడీపీ హైకమాండ్. ఈ మధ్య చంద్రబాబు యనమల కృష్ణుడిని పిలిపించుకుని నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారని సమాచారం. ఈ భేటీ లో తుని ఎమ్మెల్యే సీటు యనమల కృష్ణుడికే అని అధిష్టానం ప్రకటించలేదట. అయితే కృష్ణుడు మాత్రం తనకే సీటు వస్తుందని గట్టిగా నమ్ముతున్నారని చెబుతున్నారు. చంద్రబాబు మదిలో ఏముందో ఎవరికీ తెలియదంటున్నారు. రెండు దఫాలుగా కృష్ణుడు ఓడిపోవడంతో అభ్యర్థిని మారిస్తే బాగుంటుందా అని పార్టీ అధిష్టానం ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. మరోపక్క యనమల రామకృష్ణుడు పెద్ద కుమార్తె అయిన దివ్యను బరిలో నిలబడితే ఎలా ఉంటుంది అని మరో ఆలోచన కూడా ఉన్నట్టు పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయట. యనమల కుటుంబసభ్యులకు కాకుండా బయటవారికి ఈసారి టికెట్ ఇచ్చే అవకాశం ఉందని మరికొందరు భావిస్తున్నట్టు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేనతో పొత్తు కుదిరితే ఆ పార్టీకి తుని సీటు కేటాయిస్తారనే చర్చ కూడా టీడీపీలో జరుగుతోందంటున్నారు. ఏదిఏమైనా ఈసారి తునిలో గెలవాలని గట్టి సంకల్పంతో ఉన్న టీడీపీ అధిష్టానం.. అభ్యర్థి విషయంలో భారీ మార్పులు తప్పవనే సంకేతాలు బలంగా ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. తునిలో పాగా వేయాలనే టీడీపీ కోరిక ఈసారైనా నెరవేరుతుందో లేదో చూడాలంటున్నారు విశ్లేషకులు.

## పల్నాడులో పౌరుషం

గుంటూరు, నవంబర్ 17, అవి పందెం కోళ్లయితే ఇవి పల్నాటి పొలిటికల్ పుంజులు. ఎనీ టైమ్ ఎనీ ప్లేస్ చర్చకు రాజకీయ రచ్చకు రెఢీ అన్నాయి. డే అండ్ నైట్ రెడీ టు ఫైట్ అన్నాయి పందెం కోళ్లు. వరి ఇంటికి వద్దులే ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో చూసుకుందాం అంటే చూసుకుందాం అనుకున్నారు. ఓన్లీ అభివృద్ధిపై మాత్రమే చర్చ అంటూ కొసమెరుపు జోడించారు. ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం టర్న్ తీసుకుని అభివృద్ధిపై చర్చకు దారితీసింది. రండి బాబూ రండి ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్ సాక్షిగా గురజాల అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ అంటూ ఊరంతా డప్పేశారు. ఇదేదే బాగుందే అనుకున్నారు జనం. ఓన్లీ టాక్స్ అంటే ఇళ్లంతా లాక్స్ వేసుకుని ఊరంతా పిడుగురాళ్ల ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌కి చేరుకుంది. నేతల చర్చ కోసం అందరు వేచి వేచి చూస్తుంటే చివరకు తూచ్ అన్నారు. పొలిటికల్ దివాలి ధమాకా 10 థౌజండ్ వాలా పేలుతుందనుకుంటే ఇష్యూ కాస్తా తుస్సుమంది. దీంతో జనం నిట్టూర్చురాట. పౌరుషాల గడ్డ పల్నాడు జిల్లా గురజాల అసెంబ్లీ సీటులో ఎప్పుడూ హాటు రాజకీయాలు నడుస్తూనే ఉంటాయి. గత ఎన్నికల్లో టీడీపీ సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావుపై వైసీపీ నేత కాసు మహేష్ రెడ్డి విజయం సాధించారు. అప్పట్నించి కాసు, యరపతినేని మధ్య డైలీ సీరియల్‌లా డైలాగ్ వార్ ఏదో ఒక రూపంలో నడుస్తూనే ఉంది. ఇటీవల మాచవరం మండలం తురకపాలెంలో వైసీపీ సర్పంచ్ ఆక్రమణలు తొలగించడం మొదలు పెట్టారు. అయితే టీడీపీ నేతలు, కార్యకర్తల ఇళ్లనే టార్గెట్ చేసుకున్నారని ఆరోపిస్తూ ఆక్రమణల తొలగింపును టీడీపీ అభిమానులు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో తనపై దాడి చేశారని సర్పంచ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఎనిమిది మంది టిడిపి సానుభూతిపరులపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై యరపతినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాసుతో పాటు మాచవరం ఎస్ఐపై మండిపడ్డారు. కావాలనే తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. మేము అధికారంలోకి వస్తే అందరి లెక్కలు తేలుస్తామన్నారు. యరపతినేని వాఖ్యలను ఎమ్మెల్యే కొట్టేశారు. అంతేకాకుండా వైసీపీ కార్యకర్తలను టచ్ చేస్తే తాట తీస్తామంటూ కౌంటర్ ఇచ్చారు. దీంతో యరపతినేని భగ్గుమన్నారు. వైసీపీ అరాచకాలకు అంతం పలుకుతామన్నారు. ఎమ్మెల్యే కౌంటర్ చేస్తూ యరపతినేని చేత రామకోటి రాయిస్తామన్నారు. రామకోటి రాస్తానో వైసీపీ నేతల చేత శ్రీను కోటి రాయిస్తానో త్వరలోనే తేలుతుందన్నారు యరపతినేని. మాటల యుద్ధం పీక్ స్టేజీకి చేరడంతో ఎమ్మెల్యే కాసు ఒక అడుగు ముందుకు వేసి గురజాల నియోజకవర్గం అభివృద్ధిపై ఆదివారం చర్చకు రావాలంటూ యరపతినేనిని ఆహ్వానించారు.

### పంతం నీదా...నాదా

పిడుగురాళ్ల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎవరి సమయంలో ఎంత అభివృద్ధి జరిగిందో తేలుద్దామన్నారు. అయితే కాసు ఆహ్వానాన్ని స్వాగతించిన యరపతినేని ఆదివారం రావడం తనకు కుదరదని మరొక డేట్ చెబితే చర్చకు వస్తామన్నారు. దీంతో ఆదివారం ఏం జరుగుతుందో నని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే కాసు మాత్రం అనుకున్న సమయానికే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు వచ్చారు. రాలేనని చెప్పిన యరపతినేని రాలేదు. తన నలభై నెలల కాలంలో చేసిన అభివృద్ధిని కాసు వివరించారు. అంతేకాదు యరపతినేని రిక్వెస్ట్ కు సానుకూలంగానే కాసు స్పందించారు. తప్పకుండా మరోసారి చర్చిద్దాం? ప్రతిపక్షం లెక్కలు తేలుద్దాం అన్నారు. దీనికి యరపతినేని సై అన్నారు. మరో రెండు డేట్లు చెప్పండి.. టీవీ9 వేదికగా నే చర్చిద్దాం అన్నారు. ఎంతో ఉత్సుకతను రేపిన వివాదం చివరికి ఇద్దరూ ఎదురుపడకపోయేసరికి తుస్సుమంది. రెండు పార్టీల అభిమానులు నీరు గారిపోయారు. ఇద్దరూ చర్చకు సిద్ధంగానే ఉన్నామని చెప్పడంతో మరో రోజు కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈసారైనా చర్చ జరిగి తమ నేత పై చేయి సాధించాలని ఇరు పార్టీల కార్యకర్తలు కోరుకుంటుంటే స్థానికులు మాత్రం ఏంటా ఈ గొడవ అనుకుంటున్నారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

ఆలమూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల లాకుల సమీపంలో 216 నెంబరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఆలమూరు పోలీస్ పెట్రోలింగ్, జాతీయ రహదారుల పెట్రోలింగ్ అధికారులు తెలిపారు. వారి వివరాలు ప్రకారం రాజమహేంద్రవరం వైపు నుండి రావులపాలెం వైపు ఏపి39 డికె 1833 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై వస్తున్న ఓ వ్యక్తిని చొప్పెల్ల లాకులు సమీపంలో వ్యతిరేక దిశలో (రావులపాలెం వైపు నుండి రాజమహేంద్రవరం వైపు) వస్తున్న (ఐసర్ వ్యాన్) వాహనం ఇతని ఢీ కొనడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. ద్విచక్ర వాహన ఆధారాలు (రికార్డు) ప్రకారం మృతుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం చిరుతలపూడి గ్రామానికి చెందిన వాడిగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుని యొక్క పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. దీనిపై ఆలమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. కాగా ప్రమాదవ విషయం తెలుసుకున్న టోల్ మేనేజర్ నెహెమియా, హైవే అధికారులు విజయ్, రమేష్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

## మద్యం వెనుక లాబీయింగ్

గుంటూరు, నవంబర్ 17, ఆంధ్ర ప్రదేశ్ లో మద్య నిషేధం సంగతేమో కానీ.. ఎక్కడా కనీ వినీ ఎరుగని బ్రాండ్లు మాత్రం తెగ అందుబాటులోకి వచ్చేస్తున్నాయి. తాజాగా మరో పది కొత్త మద్యం బ్రాండులు ఏపీలో అందుబాటులోకి రానున్నాయి. వీటినిక ఏపీ ఎబీసీఎల్ అనుమతులు ఇచ్చేసింది. వీటి ప్రత్యేకత ఏమిటంటే అదే కేటగిరిలో ఇప్పటికే అందుబాటులో ఉన్న బ్రాండ్ల మద్యం కంటే వీటి ధర ఎక్కువ. ప్రస్తుతం ఏపీలో అందుబాటులో ఉన్న కొన్ని కేటగిరిల బీరు ధర రెండు వందల రూపాయలు అయితే.. ఇప్పుడు అ అదే కుటగిరిలో కొత్తగా అనుమతి వచ్చిన బ్రాండ్ బీరు ధర అంతకంటే ఎక్కువ. కొత్త బ్రాండ్ ధరను 220 రూపాయలుగా నిర్ణయించారు. అలాగే క్వార్టర్ మద్యం ధర రూ.110లు కాగా కొత్తగా అనుమతి పొందిన బ్రాండ్ ల మద్యం క్వార్టర్ ధర 130 రూపాయలుగా నిర్ణయించారు. తమిళనాడుకు చెందిన ఎస్ఎన్‌జే షుగర్స్ అండ్ ప్రొడక్ట్ లిమిటెడ్ సంస్థతోపాటు మరికొన్ని మద్యం సరఫరా కంపెనీలకు చెందిన కొత్త బ్రాండ్లకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. కాగా, కొత్తగా అనుమతులు పొందిన బ్రాండ్లు, వాటికి నిర్ణయించిన ధరల విషయంలో ఏపీఎస్‌బీసీఎల్ అధికారికంగా ఇంకా ఎలాంటి సమాచారం వెల్లడించలేదు. మందుబాబులు మద్యం తాగి ఆరోగ్యాన్ని పాడు చేసుకుని మరీ ప్రభుత్వానికి ఆదాయాన్ని ఇస్తూ ఉంటారు. మన దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలే ఆయా ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయ వనరులని చెప్పడానికి ఇసుమంతైనా సందేహం అవసరం లేదు. అయితే ఏపీ ప్రభుత్వం మాత్రం తమకు ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని చెప్పింది. చెబుతోంది. దశలవారీగా మద్య నిషేధం చేస్తామని, ఐదేళ్లలో రాష్ట్రంలో పూర్తిగా మద్య నిషేధం చేస్తామని అధికార పగ్గాలు చేపట్టడానికి ముందు స్వయంగా జగనే ప్రకటించారు. కానీ, ప్రభుత్వం చెప్పిన దానికి రాష్ట్రంలోజరుగుతున్న దానికి పొంతనే లేకుండా పోయింది. మద్యం మీద ప్రభుత్వం ఆదాయం ఏమాత్రం తగ్గలేదు. సరికదా ప్రభుత్వం ఒప్పుకోకపోయినా ఆదాయం విపరీతంగా పెరిగిందన్నది మాత్రం సత్యం. ఇక ప్రభుత్వమే చేస్తున్న మద్యం వ్యాపారంలో నాణ్యత లేని బ్రాండ్లను సరఫరా చేస్తూ, వాటిని కూడా గతంలో కంటే అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల జేబులనే కాకుండా ఆరోగ్యాన్ని కూడా గుల్ల చేస్తోంది. మద్యం ధరలు పెంచి మద్యం ప్రియులను దానికి దూరం చేస్తామని ప్రభుత్వం చెప్పింది. ముఖ్యంగా లాక్‌డౌన్ సమయంలో మద్యం దుకాణాలు మూతపడి, తెరిచిన తర్వాత.. లిక్కర్ పై మొత్తం 75 శాతం పన్నులను పెంచింది. మద్యం అందుబాటు ధరలో లేకపోవడంతో శానిటైజర్లు తాగి పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో తీవ్ర విమర్శలు రావడంతో మద్యం ధరలను స్వల్పంగా తగ్గించింది. అలాగే ప్రభుత్వం వింత వింత పేర్లున్న బ్రాండ్లను తీసుకురావడంతో.. నాసిరకం మద్యాన్ని ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో, జీవితాలతో ఆటలాడుతున్నారన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. మరోవైపు, పొరుగు రాష్ట్రాల నుండి భారీగా అక్రమ మద్య రవాణా జరుగుతోంది. దీనికితోడు నాటుసారా తయారీ, అమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని.. ఏటా 20 శాతం చొప్పున మద్యం దుకాణాలు తగ్గించి, ఐదేళ్ల నాటికి కేవలం స్టార్ హోటళ్లలో మాత్రమే మద్యం అందుబాటులో ఉండే విధంగా చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ జరిగిన, జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే మద్య నిషేధం సాధ్యమేనా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. రేట్ల పెంపుతో ప్రభుత్వ ఆదాయానికి ఏ లోటు లేదు.. కేవలం రేట్లు పెంచితే చాలు మద్యం ప్రియులు మందుకు దూరమవుతారంటూ ధరలను పెంచేసుకుంటూ పోవడమే కాకుండా.. ఏకంగా వచ్చే పాతికేళ్ల మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకున్న ప్రభుత్వ నిర్వాకం చూస్తుంటే మద్య నిషేధం అన్న మాటను సర్కార్ అటకెక్కించేసిందా అన్న అనుమానాలను పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు.

## టీడీపీనేతపై హత్యాయత్నం

కాకినాడ కాకినాడ జిల్లా తుని పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుని ఏరియా ఆసుపత్రి మాజీ చైర్మన్, మాజీ ఎంపిపి పోల్నాటి శేషగిరిరావు పై అయన న స్వగృహంలో భవాని మాలలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి హత్యా యత్నం చేసాడు. ఏదో విషయం అడగుతూ శేషగిరి పై కత్తి తో దాడి చేసాడు. గాయల పాలైన శేషగిరిరావుని మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నెల్లూరు నగర పాలక సంస్థ లో లైంగిక వేధింపుల కలకలం

నెల్లూరు నెల్లూరు నగరపాలక సంస్థలో శానిటరీ విభగాం లో పనిచేసే వెంకటేశ్వర్లు అనే ఉద్యోగి అదే శాఖలో పనిచేసే మహిళా ఉద్యోగిని పై గత కొంత కాలం గా లైంగికంగా వెధిస్తున్నట్టు బాధిత మహిళ నెల్లూరు నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ లో వెంకటేశ్వర్లు పై పిర్యాదు చేసింది. పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడు వెంకటేశ్వర్లు గతంలో కూడా ఇలాంటి కేసులో నిందితుడిగా ఉన్నట్లు తెలుస్తుంది..

## ముగిసిన మలబార్ నౌకాదళ విన్యాసాలు

విశాఖపట్నం బహుళ దేశాల నౌకాదళ విన్యాసాలు మలబార్–22 జపాన్ సముద్రంలో ముగిసింది. ఈ విన్యాసాలకు జేఎం ఎస్డీఎఫ్ అతిథ్యం ఇచ్చింది. తూర్పు నౌకదళ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ రియర్ అడ్మిరల్ సంజయ్ భల్లా నేతృత్వంలో తూర్పు నౌకాదళానికి చెందిన శివాలిక్, కమోర్త నౌకలు భారత నావికాదళానికి ప్రాతినిధ్యం వహించాయి. భారత్, అమెరికా నౌకాదళాల మధ్య ద్వైపాక్షిక విన్యా సాల రూపంలో మలబార్ పరంపర 1992లో ప్రారంభమైంది. ఆస్ట్రేలియా, జపాన్ కూడా ఈ బృందంలో చేరడం తో విన్యాసాలకు మరింత ప్రాము ఖ్యత వచ్చింది. మలబార్–22 సముద్ర దళ విన్యాసాలు యోకోసుకా సమీపంలో ఐదు రోజుల పాటు జరిగాయి. ఆయుధ కాల్పులు, ఉపరితల, విమాన విధ్వంసక, జలాంతర్గామి విధ్వంసక యుద్ధ విన్యాసాలు, వ్యూహా త్మక విధానాలను ప్రదర్శిం చారు. సముద్రంపై యుద్ధం కసరత్తు నిర్వహించడం సముద్ర దళలోని మరొక ముఖ్యాంశం. దీనివల్ల నాలుగు నౌకాదళాల సహకార చర్యలను ఏకతాటిపైకి తేవడానికి, వ్యూహాత్మక నైపు ణ్యాలను మెరుగు పరచడానికి వీలవుతుంది.

# ఏజెన్సీ ప్రాంతాల్లో చలి పులి పంజా


## వణికిపోతున్న గిరిజనులు

అల్లూరి అల్లూరి జిల్లా అరకులోయ మండలం లో చలి తీవ్రత రోజు రోజుకి పెరుగు తుంది.గిరిజన ప్రాంతంలో ఉష్ణోగ్రతలు బాగా తగ్గడంతో చలి తీవ్రత అధిక మైంది.కనిష్ఠ ఉష్ణోగ్రత ఎనిమిది రెండు డిగ్రీలకు పడిపోవడంతో చలి పులి పంజా ఇసురుతుంది. రోజురోజుకీ ఉష్ణోగ్రత తగ్గుముఖం పడటంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు.ఏజెన్సీలో సాధారణంగా జనవరి నుంచి రాత్రి ఉష్ణోగ్రతలకు తక్కువగా నమోదు అవుతుండడం తో మన్యం వాసులు చలికి గజగజ వణుకుతున్నారు ఇప్పుడే ఇలా ఉంటే డిసెంబర్ జనవరిలో చలి ఏ విధంగా ఉంటుంది అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయము ఎనిమిది గంటల వరకు పొగ మంచు కురుస్తూనే ఉంది.ఉదయి స్తున్నప్పటికీ మంచు ప్రభావంతో సూర్యుడి జాడ లేకుండా పోయింది.చలి తీవ్రత కార ణంగా అరకు లోయ గ్రామానికి సుమా రు కిలోమీటర్ దూరంలో ఉన్న గ్రామా లను పొగ మంచు దట్టంగా కురుస్తుం డడంతో ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు.

# లెక్చరర్ గొంతు కోసిన భర్త

అనంతపురం ఒక మహిళా లెక్చరర్ భర్తే కత్తితో దాడి చేసిన వైనం ఇది. జిల్లాలోని ఆర్ట్స్ కళాశాల కామర్స్ లెక్చరర్ సుమంగళిపై భర్త హత్యాయత్నానికి పాల్పడ్డాడు. కామర్స్ డిపార్ట్మెంట్ నుంచి బయటకు వస్తున్న సుమంగళిపై భర్త పారేష్ కత్తితో దాడి చేశాడు. కుటుంబ కలహాల ల కారణంగా భార్యాభర్తలు సుమంగళి, పారేష్ వేర్వేరుగా నివాసముంటున్నారు. భర్త పారేష్పై గతంలో సుమంగళి గృహహింస కింద పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో సుమంగళిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న పారేష్ ఆమెపై ఈ దాడికి పాల్పడ్డాడు. ప్రిన్సిపల్ రూమ్ లో తంబ్ వేసి వస్తుండగా కత్తితో గొంతు కోసాడు. ఘటనను చూసిన విద్యార్థులు చూసి అడ్డుకోవడంతోపారేష్ పారిపోయాడు. దాడిలో గాయపడిన సుమంగళిని తోటి లెక్చరర్లు చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం లెక్చరర్ ఆరోగ్య పరిస్థితి వుందని సమాచారం. అనుమానంతోనే హత్యాయత్నం చేసినట్టు సుమంగళి చెబుతోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పవన్ కిం కర్తవ్యం



విజయవాడ, నవంబర్ 17,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పొత్తులపై ఇప్పట్లో క్లారిటీ వచ్చే అవకాశం కనిపించడం లేదు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం టీడీపీ, బీజేపీని పక్కన పెట్టుకుని వైసీపీతో యుద్ధం చేయాలని భావిస్తున్నారు. కానీ బీజేపీ మాత్రం అందుకు సిద్ధంగా లేదు. అలాగని బీజేపీని ఇప్పటికిప్పుడు వదిలపెట్టే ధైర్యం పవన్ కల్యాణ? చేయలేరు. ఎందుకంటే బీజేపీ సంగతి తెలియంది కాదు. బీజేపీని ఉన్నట్లుండి వదిలేసి వస్తే వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నుంచి అన్ని రకాలుగా వత్తిళు ఎదురువుతాయి. సమస్యలు వస్తాయి. వాటి నుంచి తప్పించుకోవడం అంత సులువు కాదు. ఆదాయపు పన్ను శాఖ, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, సీబీఐ వంటి సంస్థలు తనను ఏవీ చేయలేకపోవచ్చని పవన్ కల్యాణ? భావించవచ్చు. తనను నమ్ముకున్న కొందరు ఉన్నారు. వారంతా ఎన్నికల సమయంలో ఇబ్బందులు పడతారు. సరైన సమయంలో పార్టీకి అండగా నిలిచిన వారిని కష్టాల్లోకి నెట్టడం పవన్ కల్యాణ్ కు సుతారమూ ఇష్టం లేదంటున్నారు ఆయన సన్నిహితులు. అందుకే పవన్ బీజేపీ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అలాగని పోలోమంటూ టీడీపీని నమ్మి వెంట నడవడటమూ ఇష్టం లేదు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు? అన్న ఉద్దేశ్యంలో పవన్ ఉన్నట్లు తెలిసింది టీడీపీతో చేతులు కడిపినా తాను ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదు. అక్కడ అనుభవమున్న నేత, రాష్ట్ర వ్యాప్తంగా ఓటు బ్యాంకు, క్యాడర్ ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు ఉన్నారు. ఆయనను కాదని తనకు సీఎం కుర్చీ వచ్చే అవకాశమే లేదు. మరోవైపు తాను ఎప్పుడూ ఇలా ఎవరో ఒకరికి మద్దతుదారుగానే నిలవాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ తర్వాత పవన్ కల్యాణ్ కు ఒక క్లారిటీ వచ్చినట్లు తెలిసింది. మోదీ నుంచి పవన్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిని గా ప్రకటిస్తామని హామీ వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అదే ఎన్నికల అనంతరం చంద్రబాబు తమ మద్దతు కావాల్సి ఉంటే తాము సీఎం పదవిని డిమాండ్ చేయడానికి అవకాశం ఉంటుందని మోదీ హితబోధ చేసినట్లు తెలుస్తోంది. అందుకే తొందరపడి ఎలాంటి పొత్తులకు టీడీపీతో ప్రయత్నించవద్దని మోదీ చెప్పినట్లు అంటున్నారు. కింగ్ అవ్వాలంటే మేకర్ కాకూడదని పవన్ నిర్ణయించుకున్నారని అంటున్నారు. అందుకే పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేయాలనుకుంటున్న అఖిలపక్షం కూడా వాయిదా పడిందంటున్నారు. పవన్ దూకుడుకు మోదీ కళ్లెం వేసి వెళ్లారని రాజకీయ విశ్లేషకులు సయితం అంటున్నారు. మరో ఐదేళ్లపాటు... తమకు వచ్చే ఎన్నికల్లో తక్కువ సీట్లు వచ్చినా టీడీపీ ఖచ్చితంగా తమకు సీఎం సీటు ఆఫర్ చేస్తుందన్న నమ్మకంతోనే టీడీపీతో కలసి నడిచేందుకు స్పీడ్ తగ్గించారని తెలిసింది. కర్ణాటకలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ మాదిరి టీడీపీ తమకు అవకాశం ఉస్తుందని నమ్ముతున్నారు. మరో ఐదేళ్లు పార్టీని నడిపేకంటే ఇప్పుడే తాడో పేడో తేల్చుకోవడం బెటర్ అన్న నిర్ణయానికి పవన్ వచ్చారు. అందుకే ఒక్క ఛాన్స్ నినాదంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. త్రిముఖ పోటీ వచ్చే ఎన్నికల్లో జరిగిని ఆశ్చర్యం లేదు. దీంతో వచ్చే ఎన్నికల్లో పొత్తులు ఎలా ఉంటాయన్నది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. మోదీతో భేటీ తర్వాత పవన్ వైఖరిలో మార్పు వచ్చిందని మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు.

# సంక్రాంతి తర్వాత రాజకీయ యాత్రలే

## లోకేష్, పవన్, శైలజానాథ్



విజయవాడ, నవంబర్ 17, వచ్చే సంక్రాంతి పండుగ తర్వాత.. జనవరి 27 నుంచి ఏపీ వ్యాప్తంగా పాదయాత్ర చేసేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి. ఎమ్మెల్సీ నారా లోకేశ్ ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు. దాదాపు ఏడాది పాటు పాదయాత్ర చేసి ప్రజలలో మమేకం కావాలని లోకేష్ కొనసాగే లోకేష్ పాదయాత్రను ఆయన తండ్రి, మాజీ సీఎం, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడి సొంత నియోజకవర్గం కుప్పంలో జనవరి 27న ప్రారంభిస్తారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వరకు ఆయన పాదయాత్ర కొనసాగుతుంది. మొత్తం 4 వేల కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను, రోడ్ మ్యాప్ ను లోకేష్ సిద్ధం చేసుకుంటున్నారు.ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉంది. జనం నుంచి ఎదురవుతున్న తీవ్ర వ్యతిరేకతలు, సొంత పార్టీ ఎమ్మెల్యేల్లో పెరుగుతున్న అసంతృప్తులు, విపక్షాల నుంచి దూసుకు వస్తున్న విమర్శల నేపథ్యంలో పరువు మరింతగా దిగజారిపోకుండా ఉండాలంటే జగన్ రెడ్డి ముందస్తు ఎన్నికలు తీసుకొస్తే.. ఆ పరిస్థితి వేరే.ఏపీలో రాజకీయ నేతలు పాదయాత్రలు చేయడం కొత్తేమీ కాదు. గతంలో చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ అధికారంలో ఉండి, కాంగ్రెస్ పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజా ప్రస్థానం పేరుతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వస్తున్నా.. మీకోసం పేరిట ఏపీలో పాదయాత్ర చేశారు. తర్వాత వైఎస్ జగన్ కూడా ప్రజా సంకల్ప యాత్ర యాత్ర చేశారు. అక్రమ ఆస్తుల కేసులో జగన్ అరెస్టయి జైలులో ఉండడంతో ఆయన సోదరి షర్మిల మరో ప్రజా ప్రస్థానం అంటూ పాదయాత్ర కొనసాగించారు. తాజాగా నారా లోకేశ్ చేస్తున్న పాదయాత్ర చేసేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్న నేపథ్యంలో ఏపీలో కాంగ్రెస్, జనసేన, బీజేపీ పార్టీలు కూడా పాదయాత్రలు, బస్సు యాత్రలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వార్తలు వస్తుండడం విశేషం. తొలుత పాదయాత్ర చేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయించుకున్నా.. తర్వాత దాన్ని బస్సు యాత్రగా మార్చుకున్నారు. వాస్తవానికి అయితే.. ఈ సంవత్సరం అక్టోబర్



లోనే జనసేనాని యాత్ర ప్రారంభం కావాల్సి ఉంది. కానీ.. సంక్రాంతి తర్వాత ఏపీలో బస్సు యాత్ర చేయాలని పవన్ కళ్యాణ్ డిసైడ్ అవడం గమనార్హం.మరో పక్కన ఏపీని అడ్డగోలుగా విభజించిందనే కోపంతో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ కు కోలుకోలేని విధంగా గుణపాఠం చెప్పారు. అలాంటి పార్టీ ఒకటి ఉందనే ఏపీ లో ఆ పార్టీ పరిస్థితి తయారైంది. ఇప్పుడు రాష్ట్రంలో



కాంగ్రెస్ ఉనికిని కాపాడుకునేందుకు ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ కూడా పాదయాత్రకు సిద్ధం అవుతున్నారు. వచ్చే డిసెంబర్ నుంచి రాష్ట్రంలో పాదయాత్ర చేయనున్నట్లు శైలజానాథ్ ప్రకటించారు. ఏపీకి మేలు చేయడం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యం అనేది శైలజానాథ్ చెబుతుండడం విశేషం. అందుకే తన పాదయాత్రకు మద్దతు ఇవ్వాలని రాష్ట్ర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.విభజిత ఆంధ్రప్రదేశ్ కు తాను అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేళ్లల్లో ఒక్కటంటే ఒక్క మేలు కూడా చేయని బీజేపీ కూడా పాదయాత్ర చేసేందుకు ముందుకొస్తోంది. బీజేపీకి ఏపీలో ఓటింగ్ శాతం అతి తక్కువ. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు సాయంతో కొన్ని అసెంబ్లీ సీట్లలో బీజేపీ గెలిచింది. అయినప్పటికీ ప్రజలకు ఆ పార్టీ వల్ల ఏమి ఒరిగింది అంటే గాల్లో లెక్కలు వేసుకోవాల్సిందే. అలాంటి బీజేపీ ఇప్పుడు ఏపీలో ఉనికి కోసం పాదయాత్ర చేస్తానంటోంది. కానీ.. మిగతా పార్టీల మాదిరి వ్యక్తిగత పాదయాత్ర కాదంటోంది. ఒక్కో ప్రాంతంలో కొందరు బీజేపీ నేతలు కలిసి రాష్ట్రం అంతా పాదయాత్రగా పర్యటిస్తామని ఆ పార్టీ నేత సత్యకుమార్ వెల్లడించారు. బీజేపీ పాదయాత్ర సంక్రాంతి తర్వాత ఆరు నెలల పాటు సాగుతుందని ఆయన తెలిపారు. ఏపీలో పట్టణాల్లో అంతంత మాత్రంగా బీజేపీకి ఉనికి ఉన్నా గ్రామీణ ప్రాంతాల్లో ఆ పార్టీ పెద్ద జీరో అని చెప్పొచ్చు. అందుకే పట్టణ ప్రాంత ఓటర్లను పాదయాత్ర సందర్భంగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుందని చెబుతున్నారు ఆ పార్టీ నేతలు.ఈ ఏడాది చివరి నుంచి వచ్చే సంవత్సరం ఆఖరి దాకా ఏపీలో రాజకీయ పార్టీల పాదయాత్రలతో సందడిగా మారబోతోందనేది వాస్తవం.

# థర్డ్ ఇయర్స్ సీఎం ఫార్ములా అక్కరకు వచ్చేనా

విజయవాడ, నవంబర్ 17, ప్రజలందరికీ మంచి చేశాం..మేనిఫెస్టోలో 98 శాతం హామీలని అమలు చేశాం..దాదాపు 89 శాతం ఇళ్లకు పథకాల ద్వారా లబ్ది చేకూరింది..కుప్పంతో సహ అన్నీ నియోజకవర్గాల్లో సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపాలిటీ, కార్పొరేషన్లు గెలిచేశాం..ప్రజలంతా మనవైపే ఉన్నారు..అలాంటప్పుడు 175కి 175 సీట్లు ఎందుకు గెలవలేము..ఖచ్చితంగా గెలుస్తాం..అలాగే 30 ఏళ్ల పాటు తానే సీఎంగా ఉంటానని జగన్ ప్రతిసారి కాన్ఫిడెన్స్‌తో చెబుతున్నారు.ఎప్పటికప్పుడు ఇవే జగన్ చెబుతూ ఉన్నారు..తాజాగా విశాఖ నార్త్ స్థానం నేతలతో భేటీ అయిన జగన్..మళ్ళీ ఇదే తరహాలో మాట్లాడారు. నాయకులని మోటివేట్ చేశారు..ఇంకా మనకు తిరుగులేదనే విధంగా చెప్పుకొచ్చారు. అంటే జగన్ టార్గెట్ 175 సీట్లు, 30 ఏళ్ళు సీఎం పదవి. సరే ఆశ పడటం తప్పు లేదు..కానీ అది అత్యాశ అయితేనే ఇబ్బంది. అయితే జగన్‌ది ఆశ, అత్యాశ అనేది ప్రజలే తేల్చాలి. కాకపోతే ప్రజలకు అంతా మంచి చేస్తే..అన్నీ సీట్లు గెలిచేస్తామని కాన్ఫిడెన్స్ ఉండటంలో తప్పు లేదు.కానీ ఎంతమందికి మంచి జరిగింది..2014 ఎన్నికల్లో చంద్రబాబులాగా తాను అబద్ధాలాడి ఉంటే, ముఖ్యమంత్రిని అయ్యేవాడినేమోనని అన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి రావాల్సిన అవసరం తనకు లేదని, తాను ఓట్ల కోసం ప్రజలను మోసగించలేనని పేర్కొన్నారు. భవిష్యత్తు తమదేనని, అధికారంలోకి రావడం ఖాయమని, అంతిమంగా గెలిచేది న్యాయమేనని, తమ గెలుపు ఖాయమని జగన్ ధీమా వ్యక్తం చేశాడు.అధికారంలోకి రాగానే అందరికీ న్యాయం చేసేలా తొమ్మిది కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. బాబు పాలనలో రైతులు అవస్థలు పడుతున్నారని, వారికి గిట్టుబాటు ధర, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలేదని, కరవు, అకాల వర్షాలు రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే వైఎస్సార్ భరోసా కింద రైతులను ఆదుకుంటామని జగన్ హామీ ఇచ్చారు. ఐదు ఎకరాలలోపు ఉన్న రైతులు అందరికీ రూ.50 వేలు ఇస్తామని, ఈ మొత్తాన్ని నాలుగు విడతల్లో ఏటా మే నెలలో చెల్లిస్తామని చెప్పారు. ఈ మొత్తాన్నినేరుగా రైతుల చేతికే ఇస్తామని, ఏ పంట వేయాలన్నది వారి నిర్ణయానికే వదిలేస్తామని అన్నారు.వైఎస్సార్ భరోసా కింద ప్రతి రైతుకు ఈ సాయాన్ని కుల,మత, ప్రాంత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అందిస్తామని తెలిపారు. దీని ద్వారా రాష్ట్రంలోని 86 శాతం మంది రైతులు అంటే 66 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని, మొత్తం రూ.33 వేల కోట్లు ప్రభుత్వం తరపున చెల్లించేలా ఏర్పాట్లు చేస్తామని, రైతును మళ్లీ స్వర్ణయుగంలోకి తీసుకెళ్తామని జగన్ హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధరలకు కల్పిస్తామని, రూ.2 వేల కోట్లతో కెలమిటీ ఫండ్ ఇస్తామని, రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, డ్వాక్రా, పొదుపు సంఘాలకు వైఎస్సార్ ఆసరా అనే పథకాన్ని తీసుకొస్తామని, సున్నా వడ్డీకు రుణాలిస్తామంటూ జగన్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.కేవలం పథకాల ద్వారా డబ్బులు ఇస్తే చాలా? అభివృద్ధి లేకపోయినా పర్లేదా? పన్నుల భారం పెరిగిన పర్లేదా? నిత్యావసర వస్తువులు పెరిగిన పర్లేదా? కరెంట్ బిల్లులు, ఇసుక ధరలు, పెట్రోల్, డీజిల్, ఇంటి పన్నులు?ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు అవసరమైన ప్రతిదీ రేటు పెరిగిపోయింది. ఇక ప్రతిపక్షాలపై కక్ష సాధించడం, ప్రశ్నించినవాడిపై కేసు పెట్టడం?ఇంకా రకరకాలుగా దాడులు..ఇవన్నీ జరిగినా సరే 175 గెలిచేస్తామనే కాన్ఫిడెన్స్ పెట్టుకోవచ్చా? అంటే ఏమో అది జగన్‌కు, ప్రజలకు మధ్య ఉండేది అని అనుకోవచ్చు.గతంలో కూడా పథకాల అమలు జరిగాయి..ఇప్పుడు ఇంకాస్త ఎక్కువ వస్తున్నాయి. అయితే దీంతోనే 175 సీట్లు, 30 ఏళ్ళు సీఎం అనే ఫార్ములా వర్కౌట్ అవ్వడం అనేది..రాజకీయాల్లో జరగడం కష్టం. కాకపోతే ఇలా చెప్పడం ద్వారా?కనీసం అధికారంలోకి రావడానికి కావల్సిన సీట్లు వస్తాయని భావిస్తున్నారో చెప్పలేం. మొత్తానికి జగన్ కాన్ఫిడెన్స్ మాత్రం మెచ్చుకోవాల్సిందే అని విశ్లేషకులు మాట్లాడుతున్నారు.

# ప్రతి నెల చివరి వారంలో అదార్ మొబైల్ క్యాంపు

## రవి చంద్రా రెడ్డి. మున్సిపల్ కమిషనర్

నంద్యాల గ్రామ వార్డు సచివాలయాల యందు డైరెక్టర్ గారి ఆదేశానుసారం ప్రతినెల చివరి వారంలో ఆధార్ మొబైల్ క్యాంపు నిర్వహించబడును అని కమిషనర్ రవి చంద్రా రెడ్డి తెలిపారు. గురువారం నాడు ఓ ప్రకటనలో మాట్లాడుతూ . నంద్యాల పట్టణంలోని వార్డ్ సచివాలయల యందు నవంబర్ నెలలో 18,19,23,24,25 వ తేదీలలో మొబైల్ ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుచున్నది . క్యాంపు నందు ఆరు రకాల ఆదార్ సర్వీసులు అందించబడతాయాని అన్నారు. ఆధార్ కొత్త ఎన్రోల్మెంటు, ఆధార్ అప్డేషన్, బయోమెట్రిక్ అప్డేషన్, ఆధార్ ప్రింటింగ్, 5 సంవత్సరాలు మరియు 15 సంవత్సరాలు దాటిన పిల్లల యొక్క ఆధార్ అప్డేషన్ మొదలగు సర్వీసులో అందించబడతాయన్నారు . కావున ఈ ఆధార్ స్పెషల్ క్యాంపు సంబంధించి అందరూ వార్డు సచివాలయ సిబ్బంది ముఖ్యంగా అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీ, ఎడ్యుకేషన్ సెక్రెటరీ, వెల్ఫేర్ సెక్రెటరీ, మహిళా పోలీసులు రెవిన్యూ సెక్రెటరీలు, వార్డు వాలంటరీలు వార్డ్ కౌన్సిలర్ యొక్క ఆధ్వర్యంలో ప్రజలందరికీ తెలియజేసి ఈ ఆధార్ సేవలు ఉపయోగించుకొవాలన్నారు. . మీ వార్డు పరిధిలో ఉన్నటువంటి స్కూల్స్ హెడ్మాస్టర్ కూడా విషయాన్ని తెలియజేసి విద్యార్థులు ఆధార్ సేవలు ఉపయోగించుకునే విధంగా చూడవలెనని . మీ వార్డులో ఉన్నటువంటి స్థానిక ప్రజాప్రతినిధులు, మెప్మా ఆర్పీలకు, స్వచ్ఛంద సంస్థల సభ్యులకు తెలియజేసి ప్రజలు విస్తృతంగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా అందరికీ తెలపాలని సూచించారు. 18వ తేదీ: బాల్కొండ హాల్, సలీం నగర్, సరస్వతి నగర్, మూలసాగరం సచివాలయల్లో. 19 వ తేదీ: గుడిపాటి గడ్డ, రామనాథరెడ్డి నగర్, గోపాల్ నగర్, యమ్ యస్ . నగర్ సచివాలయల్లో. 21 వ తేదీ: చాంద్ బడా. 22 వ తేదీ: ములన్ పేట. 23 వ తేదీ: బాలాజీ కాంప్లెక్స్, టెక్కే, బొమ్మల సత్రం సచివాలయలు మరియు లిడర్స్ మోడల్ స్కూల్ యందు. 24 వ తేదీ: విశ్వ నగర్, దేవ నగర్ -2 సచివాలయలు మరియు శారద విద్యాపీఠం ప్రాథమిక పాఠశాల ఫారుక్ నగర్లో. 25 వ తేదీ: నూనెపల్లె హరిజనవాడ, దేవ నగర్ -1 సచివాలయలు మరియు శారద విద్యాపీఠం ఉన్నత పాఠశాల ఫారూక్ నగర్ లో ఎర్పాటు చేయడమైనదని తెలిపారు.

# ఇంటి దొంగలు అరెస్టు

విశాఖపట్నం ఇంట్లో నమ్మకంగా పని చేస్తున్నారని పనిమనుషులకు తాళాలు అప్పగిస్తే 94 తులాల బంగారు ఆభరణాలను దోచుకున్న ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి 74 తులాల బంగారు ఆభరణాలు, 1445 గ్రాముల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకూ విశాఖ సీపీ శ్రీకాంత్ కేసు వివరాలను వెల్లడించారు.విశాఖ ఢిల్లీ పబ్లిక్ స్కూలులో ప్రిన్సిపల్గా చేస్తున్న పూర్ణిమ పీఎంపాలెం ఎంవీవీ సిటీ భవన సముదాయంలో ఉంటున్నారు. ఇటీవల ఆరోగ్యం బాగోక అన్ని పనులకు ఇంట్లోని పని మనుషులు చంద్రకళ, జ్యోతిలపై ఆధారపడ్డారు. ఇంటి తాళాలు కూడా వారికే ఇచ్చి విధులకు వెళ్లేవారు. దీన్ని అవకాశంగా తీసుకున్న చంద్రకళ, జ్యోతి మాస్టర్ బెడ్రూంలోని బీరువా లాకర్ను తెరిచి దఫదఫాలుగా 94 తులాల బంగారు ఆభరణాలు, రూ.50వేల నగదు దొంగిలించారు. ఈనెల 13న పూర్ణిమ బీరువాలో పరిశీలించగా ఆభరణాలు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పని మనుషులు చంద్రకళ, జ్యోతిలపై అనుమానం వ్యక్తం చేశారు.రంగంలోకి దిగిన క్రైమ్ పోలీసులు అనుమానితులైన చంద్రకళ, జ్యోతిల కదిలికలపై నిఘా ఉంచారు. వీరు బంగారు దుకాణానికి వెళ్లి ఆభరణాలు విక్రయించినట్లుగా గుర్తించి ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా విషయాలన్నీ బయటకు వచ్చాయి. విజయనగరానికి చెందిన కాటం భాస్కరరావుకు 37 తులాలు, విశాఖ కురుపాం మార్కెట్కు చెందిన ఎం.వెంకటత్రినాథ గుప్తా అలియాస్ నానికి 37 తులాలను విక్రయించినట్లు తెలుసుకున్నారు. కొంత బంగారానికి బదులుగా 1,445 గ్రాముల వెండి వస్తువులను తీసుకున్నట్లు గుర్తించారు. చంద్రకళ, జ్యోతి వద్ద 128.26 గ్రాముల బంగారం ఉన్నట్లు తేలింది.

# పోలవరం బ్యాక్ వాటర్ పై తెగని పంచాయితీ

హైదరాబాద్, నవంబర్ 17, హైదరాబాద్‌లో జరిగిన పోలవరం ప్రాజెక్టు అథారిటీ 15వ సమావేశం వాడీవేడిగా సాగింది. సీఈవో చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో రెండు రాష్ట్రాల నీటిపారుదలశాఖ అధికారులు, కేంద్ర జలసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. 15 అంశాలపై ఆ సమావేశంలో చర్చించారు. పోలవరం వెనుక జలాలకారణంగా భద్రాద్రి జిల్లాలో సంభవించే ముంపుపై తెలంగాణ ప్రభుత్వం రాతపూర్వకంగా కొన్ని వివరాలు సమర్పించింది.పోలవరం బ్యాక్‌వాటర్ వల్ల డ్రైనేజీ వ్యవస్థతోపాటు, గోదావరికి ఇరువైపులా చాలానష్టం జరుగుతోందని వివరించింది. పోలవరంలో కనీస నీటిమట్టం ఉన్నపుడు భద్రాచలం వద్ద 28 అడుగుల కంటే ఎక్కువగా ఏడాదిపాటు నీరు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. పూర్తిస్థాయి నీటిమట్టం ఉన్నప్పుడు భద్రాచలం వద్ద తొలిప్రమాద హెచ్చరికస్థాయిలో నీరు ఉంటుందని వెల్లడించింది. తద్వారా భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల్లోని 6 గ్రామాల్లో 892 ఎకరాలు ముంపునకు గురవుతాయని పేర్కొంది. ఆ సమస్యను అధిగమించేందుకు నిరంతరం నీటినితోడాల్సి ఉంటుందని ఇందుకు సుమారు 45 కోట్లు ఖర్చవుతుందని సర్కార్ వివరించింది.బ్యాక్‌వాటర్ ప్రభావానికి సంబంధించిన మ్యాపులు, ఇతర వివరాలు వివరాలు పరిశీలించాలని రాష్ట్ర ఈఎన్సీ మురళీధర్ కోరగా ఏపీ జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్ అంగీకరించలేదని తెలిసింది. గతంలో ఆ జిల్లా కలెక్టర్‌గా పనిచేశానని, అన్ని వివరాలు తనకు తెలుసని? అదనంగా ఎలాంటి ముంపు ఉండబోదని మ్యాపు చూడటానికి నిరాకరించడంతో రాష్ట్ర ఇఎన్సీ అర్ధాంతరంగా సమావేశం నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. ఐతే వేరే సమావేశం ఉన్నందునే వెళ్లిపోయినట్లు పీపీఏ సీఈఓకు ఆయన ఫోన్‌లో చెప్పినట్లు తెలిసింది.

# చెత్త పన్ను రద్దు చేయకపోతే ప్రభుత్వం పతనం ఖాయం

## కడప అంబేద్కర్ సర్కిల్లో జరిగిన నిరసనలో అఖిలపక్ష నేతలు

కడప కడప నగరంలో అధికార పార్టీ చెత్త పన్నును తక్షణమే రద్దు చేయకపోతే రానున్న ఎన్నికల్లో ప్రభుత్వం పతనం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్, సిపిఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్, సిపిఐ కడప నగర కార్యదర్శి వెంకట శివ పేర్కొన్నారు. గురువారం నాడు కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ సర్కిల్లో చెత్త పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, కడప నగరపాలక యంత్రాంగం ప్రజల మీద విచ్చలవిడిగా భారాలు మోపుతోందని వారన్నారు.దీని కారణంగా సామాన్య మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు.చెత్త పన్ను, ట్రేడ్ లైసెన్స్, ట్రూ అప్ చార్జీలు, నీటి పన్ను, ఆస్తి పన్ను ఇలా రకరకాల భారాలు ప్రజానీకం మీద వేస్తున్నారని వారు అన్నారు.ఒకవైపు సంక్షేమ ప్రభుత్వమని పాలకులు చెప్పుకుంటూ మరోవైపు భారాలు మోపే వైసిపి ప్రభుత్వం ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.కడప నగరంలో అధికార పార్టీకి సంపూర్ణ మెజార్టీ ఉన్నప్పటికీ ఎందుకు చెత్త పన్ను రద్దు చేయలేకపోతున్నారని వారు ప్రశ్నించారు.ఒక వైపు చెత్త పన్ను వేస్తూ మరోవైపు చెత్తను సంపద తయారీ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి ఆదాయం సమకూర్చుకోవడం దేనికీ సంకేతమని వారు ప్రశ్నించారు. చెత్త పన్ను రద్దు కోసం అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు చొరవ తీసుకావాలని వారు డిప్యూటీ సిఎం, మేయర్ ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చెత్త పన్ను పోరాట కమిటీ కడప నగర కన్వీనర్ చంద్రారెడ్డి, సిపిఎం నాయకులు ఓబులేసు, పాలయ్య, సిపిఐ నాయకులు మల్లికార్జున, భాగ్యలక్ష్మి, బీఎస్పీ నాయకులు గుర్రప్ప, లోక్సత్తా నాయకులు దేవర కృష్ణ, ఎం ఆర్ ఎఫ్ నాయకులు దస్తగిరి ఏఐటియూసీ నాయకులు మద్దిలేటి, యువజన సంఘం నాయకులు శివ, విజయ్, యూసఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 13 మంది సభ్యులతో బద్వేలు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక.



### అధ్యక్ష -కార్యదర్శులుగా పులి శ్యాం ప్రవీణ్, దియ్యాల నాగేంద్రబాబు
### ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

బద్వేలు , బద్వేలు సిఐటియు కార్యాలయం లో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె నాగేంద్రబాబు మాట్లాడుతూ నిన్నటి దినం బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ ఆరవ మహాసభలు దియ్యాల హరి గంటా శ్రీనివాసులు అధ్యక్ష వర్గంగా జరిగాయని, ఈ మహాసభలకు పరిశీలకులుగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె. నాగేంద్రబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు బిర్రు విజయకుమార్, జిల్లా అధ్యక్షులు కంచుపాటి తిరుపాల్ పాల్గొన్నారని, మహాసభల్లో మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంటాక్ట్- ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ సాధనకు, సమాన పనికి -సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్-సెమీ స్కిల్డ్ పద్ధతుల్లో వేతనాలు చెల్లించాలని, హెల్త్ అలవెన్సులు ఇంజనీరింగ్ కార్మికులకు కూడా చెల్లించాలని, విశ్వవిపత్తు కరోనా సమయంలో తీసుకున్న అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని ఆప్కాస్ పరిధిలో చేర్చి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, చనిపోయిన మరియు 60 సంవత్సరాలు నిండిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెరుగుతున్న పట్టణ విస్తీర్ణం జనాభా దృష్ట్యా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను 200 వందల మందికి పెంచాలని, పర్మినెంట్ కార్మికులకు జిపిఎఫ్ అకౌంట్ ప్రారంభించాలని మరియు తదితర అంశాలపై ఈమహాసభల్లో తీర్మానాలు చేశామని, రానున్న కాలంలో యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని సమరశీల ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ మహాసభలో పాల్గొన్న కార్మికులందరూ ఏకగ్రీవంగా 13 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని యూనియన్ గౌరవాధ్యక్షులుగా కోగిలంపాటి శ్రీనివాసులు, యూనియన్ పట్టణ అధ్యక్షులుగా పులి శ్యాం ప్రవీణ్, ఉపాధ్యక్షులు గా దియ్యాల దేవమ్మ, గంటా శ్రీనివాసులు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దియ్యాల హరి, ప్రధాన కార్యదర్శిగా దియ్యాల నాగేంద్రబాబు, కోశాధికారిగా కాలువ శివకుమార్, సహాయ కార్యదర్శులుగా బద్వేల్ ప్రవీణ్ కుమార్, నాగరపు సత్యరాజు, నేలటూరు పాలయ్య, కమిటీ సభ్యులుగా ఇండ్ల చంద్రశేఖర్, పద్మిశెట్టి రామయ్య, పాతర పెంచల వరప్రసాద్, తేళ్ల కిరణ్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్5 కోట్ల తో ఓపి నూతన బ్లాక్ ప్రారంభం

నంద్యాల :-నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు 5 కోట్ల రూపాయలతో నూతనంగా ఓపి బ్లాక్ ను గురువారం జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు అంజద్ భాష మరియు ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్సీ ఇషాక్ బాషా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభించారు, నంద్యాల జిల్లా అయిన తర్వాత జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ రేఖలు మార్చి నంద్యాల జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం తో పాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు .నంద్యాల జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం అంజద్ భాష మాట్లాడుతూ పట్టణంలో నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు 5 కోట్ల రూపాయలతో ఓపి బ్లాక్ ను ప్రారంభించడం ఎంతో సంతోషకరమని నంద్యాల జిల్లా హాస్పిటల్ ను ఇంకా డెవలప్ చేసేందుకు అలాగే హాస్పటలను మరమ్మత్తులు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు, రాష్ట్రంలో విద్య వైద్యానికి వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని అలాగే వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి ఎన్నో విప్లమాత్మక మార్పులు చేస్తున్నారని అలాగే నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలను మారుస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నారు, అలాగే ప్రభుత్వాసుపత్రులను కూడా నాడు నేడు కార్యక్రమం ద్వారా అనేక మార్పులు చేసి ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు.నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో



ఐదు కోట్ల రూపాయలతో ఓపి బ్లాక్ ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని జిల్లా అయిన తర్వాత అన్ని సౌకర్యాలు ఉండాలన్న ఉద్దేశంతో అన్ని సౌకర్యాలతో ఓపి బ్లాక్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు అలాగే పాత హాస్పిటల్ నందు రీ మోడలింగ్ చేసి అక్కడ కూడా వైద్యానికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు, గతంలో ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లాలంటే భయపడే వాళ్ళని అక్కడ ఉండే పరిస్థితి లేక ఇంటికి వెళ్లిపోయే వారిని ఇప్పుడు ఆ పరిస్థితులు లేకుండా ప్రైవేటు హాస్పిటల్కు దీటుగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు, ఇవే కాకుండా మరో ఐదు కోట్ల రూపాయలతో ప్రజెంట్ గా ఉన్న హాస్పిటల్ ను కూడా ఆధునికరణ చేస్తున్నామని అత్యాధునికమైన ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేస్తున్నామని ఎంతో గర్వంగా చెప్పడం జరుగుతుందన్నారు అది కూడా అతి త్వరలోనే నంద్యాల ప్రజల సౌకర్యార్థం ప్రారంభించబోతున్నామన్నారు, మరి ఈ మధ్యకాలంలోనే 70 లక్షల రూపాయలతో కేరియ ట్రిక్ వార్డులను ప్రారంభించామని డైస్ బిల్డింగును ప్రారంభించామని అలాగే హాస్పిటల్ నందు 70 టాయిలెట్స్ లను ఆధునికరణ చేయడం జరిగింది. ఇవే కాకుండా ఎన్నో దశాబ్దాలు నాటి కల మెడికల్ కాలేజీ సంవత్సరానికల్లా మెడికల్ కళాశాలలో పూర్తిచేసి అడ్మిషన్లను ప్రారంభిస్తామన్నారు, నంద్యాల నియోజకవర్గానికి ఇంతటి సహకారం అందిస్తున్న రాష్ట్ర మంత్రి జగన్మోహన్ రెడ్డికి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలనీ సామాన్ ,నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషక్ భాషా, ముస్లిం మైనారిటీ సలహాదారుడు ఆబిబుల్లా, ఎర్ర బూతుల పాపిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబునిస,ప్రభుత్వ హాస్పిటల్ ప్రసాద్ రావు. రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ బేస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్ వార్డు కౌన్సిలర్ కృష్ణ మోహన్ మరియు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ మరియు కోఆప్షన్ సభ్యులు వైసిపి నాయకులు ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు.

# బాధితుల భరోసా వారికి అండాదండాబద్వేల్ ఆర్డిఓ ఆకుల వెంకటరమణ

బద్వేలు , బాధితులకు భరోసా వారికి అన్ని విధాల అండగా బద్వేల్ ఆర్డిఓ ఆకుల వెంకటరమణ నిలిచారు బాధితులకు ఏ చిన్నపాటి కష్టం వచ్చినా భూ సమస్యలు వచ్చిన తక్షణమే వారు ఆర్ డి ఓ ను కలిసి సమస్యను చెప్పుకుంటున్నారు సమస్య పరిష్కార దిశగా ఆర్ డి ఓ చేస్తున్నారు దీంతో బాధితుల సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కారం అవుతున్నాయి బాధితుల పక్షాన ఆర్ డి ఓ ఉండడం ఎంతో సంతోషించా తగ్గ విషయం గతములో ఎప్పుడూ కూడా ఇలా జరిగి ఉండేది కాదు బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలో 12 మండలాలు ఉన్నాయి బద్వేల్ నియోజకవర్గంలో 7 మండలాలు మైదుకూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలు తో పాటు కాజీపేట మండలం కూడా ఉంది ఈ 12 మండలాల్లో భూముల సమస్యలు భూముల ఆక్రమణ ఎక్కువ శాతం ఉన్నాయి ముఖ్యంగా బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రభుత్వ భూములు వేల ఎకరాల్లో ఉన్నాయి చాలా కాలంగా భూముల ఆక్రమణ లో ప్రభుత్వ భూముల కబ్జాలు నకిలీ ఇంటి పట్టాలు రెవెన్యూ సంబంధించిన పలు అంశాలు నకిలీ లాగా తయారవుతూ అధికారులకే సవాలు విసురుతున్నాయి నకిలీల బారిన ఎంతోమంది బాధితులు పడ్డారు వారిని ఎదుర్కోలేక పోలీస్ స్టేషన్లు రెవెన్యూ కార్యాలయాలు బాధితులు తిరిగి తిరిగి గతంలో విసుగుచెంది పోయారు ఆర్డీవో దృష్టికి సమస్య తీసుకువస్తాను అంటే రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఆరు నెలల క్రితం వరకు రాజంపేటలో ఉండేది బద్వేల్ నియోజకవర్గంలోని 7 మండలాలు మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారి మఠం మండలం రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండేది బద్వేలు నియోజకవర్గ ప్రజలు రాజంపేట కు వెళ్లాలంటే దాదాపు రెండు వందల కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వచ్చేది ప్రజలకు గత కొన్ని దశాబ్దాలుగా ఇలాంటి పరిస్థితులు ఉండేవి బద్వేల్ లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని దాదాపు 40 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా నాయకులు ప్రజాసంఘాల నాయకులు వివిధ పార్టీల కార్యకర్తలు పోరాటాలు చేశారు అయినా మొదట్లో తగిన ఫలితం రాలేదు ఇక బద్వేల్ కు రెవెన్యూ డివిజన్ రాదని నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాలు నిర్ణయించుకున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ సమస్య రావడం జరిగింది ఆయన వెంటనే బద్వేల్ కు రెవిన్యూ డివిజన్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు ఈ ఏడాది మార్చి 3వ తేదీ బద్వేలుకు రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయడం మొదటి ఆర్డీవోగా ఆకుల వెంకటరమణ బాధ్యతలు స్వీకరించడం చక చక జరిగిపోయాయి ఆర్ డి ఓ ఆకుల వెంకటరమణ ను మొదట్లో అందరూ ఒక ప్రభుత్వ అధికారి గానే భావించారు కానీ ఆయన రామబాణం లాంటి వ్యక్తి అని ప్రజలు గుర్తించే సరికి వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి రామబాణానికి తిరిగి ఉండదు అనే నిష్ఠసత్యం అందరికి తెలిసిన విషయమే ముఖ్యంగా బద్వేలు గోపవరం పోరుమామిళ్ల బి.కోడూరు కలసపాడు అట్లూరు కాశీనాయన మండలాల్లో భూముల కబ్జాలకు భూములు ఆక్రమణకు నకిలీ పట్టాలకు కొదవలేదు బద్వేలు పోరుమామిళ్ల కేంద్రంగా చేసుకొని నకిలీ ఇంటి పట్టాల తయారీ గ్యాంగ్ చెలరేగిపోయింది ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేఈ గ్యాంగుల బారిన పడి ఎంతోమంది బాధితులుగా మారారు మరి కొంతమంది ఆర్థికంగా మానసికంగా నష్టపోయారు వారిని ఎదుర్కొనే ధైర్యం లేక కొన్ని కోట్ల రూపాయలు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న వారు ఎంతో మంది ఉన్నారు వీరి విషయంలో సంబంధిత అధికారులు కాలంలో నకిలీ ఇంటి పట్టాల గ్యాంగులు కబ్జాదారులు మరింతగా రెచ్చిపోయి పేదవారిపై తమ ప్రతాపాన్ని చూపించారు వారి కారణంగా ఎంతోమంది బాధితులు కట్టుబట్టలతో ఉండిపోవాల్సివచ్చింది ప్రభుత్వ భూములు కబ్జాలు భూముల ఆక్రమణలు నకిలీ పట్టాలు, చెనరేగిపోతున్న సమయంలో ఆర్డిఓ గా ఆకుల వెంకటరమణ బాధ్యతలు స్వీకరించడం జరిగింది ఆయన బాధ్యతలు స్వీకరించిన వెంటనే నకిలీ ఇంటి పట్టాలు భూముల కబ్జాలపై పూర్తిగా దృష్టిపెట్టారు బద్వేలు కేంద్రంగా నడుస్తున్న నకిలీ పట్టాల గ్యాంగ్ పై ఉక్కు పిడికిలి బిగించారు

# మిస్టర్ పర్ఫెక్ట్ ప్రకటనతో బిగ్ షాక్ లో ఫ్యాన్స్

మిస్టర్ పర్ఫెక్ట్ రెండేళ్లు పూర్తిగా సినిమాలకు బ్రేక్ ఇస్తున్నారా? అంటే అవుననే సమాచారం. మిస్టర్ పర్ఫెక్ట్ అనగానే టాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ప్రభాస్! అంటూ డైలమా అవసరం లేదు. ఇది బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ గురించిన వార్త.ఖాన్ ల త్రయంలోనే సంచలనాల హీరోగా పాపులరైన అమీర్ ఖాన్ గత కొంతకాలంగా పరాజయాల బాటలో ఉన్నాడు. అతడి డ్రీమ్ ప్రాజెక్ట్ 'లాల్ సింగ్ చడ్డా' బాక్సాఫీస్ వద్ద డిజాస్టరైంది. ఈ సినిమాపై ఎన్నో హోప్స్ తో తన జీవితాన్ని ఆత్మను అంకితమిచ్చి పని చేశాడు. ఎనిమిదేళ్ల నాటి కలను సాకారం చేసుకునేందుకు మూడేళ్ల పాటు రేయింబవళ్లు శ్రమించి ఒక రకంగా



తపస్సు చేశాడు. దీనికోసం సొంత ప్రొడక్షన్ హౌస్ భారీగా పెట్టుబడులు పెట్టింది. కానీ పాపం అది డిజాస్టర్ అయ్యి భారీ నష్టాలను మిగిల్చింది. ఈ మూవీ రూపంలో అమీర్ కోట్లలో నష్టపోయారని ప్రచారం సాగింది. ఇది అతడిలో తీవ్ర కలతను పెంచిందన్న గుసగుసా బాలీవుడ్ మీడియాలో వినిపించింది.కారణం ఏదైనా ఇప్పుడు అమీర్ లో బోలెడంత మదనం కొనసాగుతోంది. తాజా సమాచారం మేరకు 'చాంపియన్స్' అనే చిత్రంలో నటించాల్సి ఉందని.. అయితే దానిని విరమించానని దీనికి కేవలం నిర్మాతగా మాత్రమే వ్యవహరిస్తానని అమీర్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.అంతేకాదు తాను రెండేళ్ల విరామం తీసుకుని తన కుటుంబంతో గడపాలనుకుంటున్నట్టు వెల్లడించాడు. ముఖ్యంగా అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చేరిన తన తల్లితో ఈ సమయంలో ఉండాలనుకుంటున్నానని చెప్పాడు. అమీర్ తన పిల్లలతో సరైన సమయాన్ని కూడా గడపలేదని ఈ ఇంటర్వ్యూలో అంగీకరించారు. ఇప్పుడు వారికి తిరిగి ప్రతిదీ అందించే సమయం వచ్చిందని ఈ రెండేళ్లు తన జీవితాన్ని ప్రశాంతంగా గడుపుతానని చెప్పాడు.మొత్తానికి అమీర్ లో మార్పు స్పష్టంగా కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఒక్కోసారి పరాజయాలు కూడా జీవితంలో గుణపాఠం నేర్పిస్తాయని అంటారు. పరాజయాలతో పాటు బంధాలు అనుబంధాలు కూడా గుర్తుకొస్తాయి. దశాబ్దాల పాటు అజేయంగా రారాజులా బాలీవుడ్ ని ఏలిన అమీర్ క్షణమైనా తీరిక లేకుండా షూటింగులతోనే గడిపాడు. నియాన్ కాంతుల మెరుపుల మధ్య జిగిబిగి గ్లామర్ పరిశ్రమలో తన సమయం మొత్తాన్ని గడిపాడు. తన గారాల కుమార్తె ఇరాఖాన్ తో కూడా విలువైన సమయాన్ని గడపలేకపోయాడు. కథానాయికలతో మల్టిపుల్ ఎఫైర్లతోను నిరంతరం వార్తల్లో నిలిచాడు. అయినా అన్నిటినీ వదిలి ఇప్పుడు ప్రశాంతంగా తాను తన కుటుంబంతో పిల్లలతో గడపాలనుకుంటున్నట్టు ప్రకటించాడు. ముఖ్యంగా తన తల్లిగారికి ఈ వయసులో సేవలు చేయాల్సి ఉందని అన్నాడు. ఇది అనూహ్యమైన మార్పు.కానీ అమీర్ ఖాన్ తాజా ప్రకటనతో అభిమానులు బిగ్ షాక్ లో ఉన్నారు. తనవైన అద్భుత ప్రదర్శనలతో నాలుగు దశాబ్దాలుగా ప్రేక్షకాభిమానులను అలరిస్తున్న అమీర్ ఖాన్ సినిమాలకు బ్రేక్ ఇవ్వడం అంటే ఇది చిత్రపరిశ్రమకు తీరని లోటు అంటూ పరిశ్రమ వర్గాల్లో చర్చ సాగుతోంది. అలాగే అభిమానులు కూడా దీనిపై కలత చెందుతున్నారు. అతడి నుంచి త్రి ఇడియట్స్- పీకే- దంగల్- సీక్రెట్ సూపర్ స్టార్ లాంటి మరిన్ని ప్రయోగాత్మక చిత్రాలు రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# స్టార్ హీరోయిన్ 'మన్మథుడు 2' దర్శకుడికి ఓకే చెప్తుందా..?


'అందాల రాక్షసి' సినిమాతో హీరోగా తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న రాహుల్ రవీంద్రన్.. 'టైగర్' 'అలా ఎలా' వంటి మరికొన్ని చిత్రాలతో మెప్పించాడు. ఈ క్రమంలో 'చిలసౌ' చిత్రంతో దర్శకుడిగా మెగాఫోన్ పట్టుకున్నాడు రాహుల్. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా.. రాహుల్ ను డైరెక్టర్ గా సక్సెస్ ఫుల్ గా లాంచ్ చేసింది. ఈ సినిమా బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్ ప్లే విభాగంలో నేషనల్ అవార్డు కూడా అందుకుంది.దీంతో రెండో సినిమాకే సీనియర్ స్టార్ హీరో కింగ్ అక్కినేని నాగార్జునతో వర్క్ చేసే అవకాశం దక్కించుకున్నాడు రాహుల్. అయితే వీరి కలయికలో వచ్చిన 'మన్మథుడు 2' మూవీ డిజాస్టర్



గా నిలిచింది. అంతేకాదు దర్శకుడు ఎన్నో ట్రోల్స్ ఎదుర్కోవాల్సి వచ్చింది. అప్పటి నుంచి మరో చిత్రాన్ని డైరెక్ట్ చేయని హీరో.. ఎప్పటిలాగే నటుడిగా బిజీ అయిపోయాడు. అయితే మళ్ళీ ఛాన్స్ వస్తే మరోసారి సత్తా చాటాలని గట్టిగా ట్రై చేస్తున్నాడు.ఈ నేపథ్యంలో రాహుల్ రవీంద్రన్ ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో సినిమా చేసే అవకాశం దక్కించుకున్నాడని సమాచారం. రాహుల్ చెప్పిన లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ నచ్చడంతో.. స్టార్ క్యాస్టింగ్ తో చేయడానికి ముందుకు వచ్చారట. దీని కోసం రష్మిక మందన్నా ని సంప్రదించినట్లుగా ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు అగ్ర కథానాయిక సమంత రూత్ ప్రభుతో చేసే ఆలోచన చేస్తున్నాడని టాక్ నడుస్తోంది.విడాకుల ప్రకటన తర్వాత సమంత బ్యాక్ టూ బ్యాక్ ఫీమేల్ సెంట్రిక్ సినిమాలకు సైన్ చేస్తూ వచ్చింది. ఆమె లీడ్ రోల్ లో నటించిన 'యశోద' మూవీ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో గుణ శేఖర్ దర్శకత్వంలో 'శాకుంతలం' అనే పౌరాణిక సినిమాతో పలకరించబోతోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల కాబోతోంది. దీంతో పాటుగా మరికొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ సామ్ చేతిలో ఉన్నాయి.అయితే ఇప్పుడు రాహుల్ రవీంద్రన్ తన లేడీ ఓరియెంటెడ్ కథను సమంతకు చెప్పాలని అనుకుంటున్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది.

# వరుణ్ తేజ్ కోసం క్రేజీ హీరోయిన్ రెడీ!

'గని' వంటి భారీ డిజాస్టర్ తరువాత వరుణ్ తేజ్ ఆచితూచి అడుగులు వేస్తున్నాడు. ఈ మూవీ తరువాత ప్రవీణ్ సత్తారు డైరెక్షన్ లో ఓ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిన వరుణ్ తేజ్ ఈ మూవీతో పాటు తన తొలి పాన్ ఇండియా మూవీకి రెడీ అయిపోయిన విషయం తెలిసిందే. బాక్సర్ కనిపించడం కోసం చాలా శ్రమించిన వరుణ్ తేజ్ 'గని'పై భారీ అంచనాలు పెట్టుకున్నాడు. అయితే ఆ అంచనాల్ని ఏ మాత్రం రీచ్ కాలేక వరుణ్ తేజ్ కు భారీ డిజాస్టర్ ని అందించింది.ఈ నేపథ్యంలో సెలెక్టీవ్ గా సినిమాలు అంగీకరిస్తున్న వరుణ్ తేజ్ .. ప్రవీణ్ సత్తారుతో పాటు మరో కొత్త దర్శకుడికి గ్రీన్



సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకుడిగా పరిచయం కానున్న ఈ మూవీని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో ఇటీవల జరిగిన పలు యదార్ధ సంఘటనల ఆధారంగా తెరకెక్కించబోతున్నారు. సినిమాలో తొలి సారి వరుణ్ తేజ ఏయిర్ ఫోర్స్ ఆఫీసర్ గా అత్యంత సాహసోపేతమైన పాత్రలో కనిపించబోతున్నాడు.పాన్ ఇండియా లెవెల్లో తెరకెక్కుతున్న ఈ మూవీ ద్వారా హీరో వరుణ్ తేజ్ బాలీవుడ్ కు పరిచయం కాబోతున్నాడు. సోని పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ రినైసెన్స్ పిక్చర్స్ ఈ ప్రాజెక్ట్ ని అత్యంత భారీ స్థాయిలో నిర్మించబోతున్నాయి. కొన్ని రోజుల క్రితమే మేకర్స్ ఈ మూవీని అధికారికంగా ప్రకటించడమే కాకుండా లాంఛనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రెగ్యులర్ షూటింగ్ ని డిసెంబర్ లో ప్రారంభించబోతున్నారని తెలిసింది.వరుణ్ తేజ్ నటిస్తున్న 13వ ప్రాజెక్ట్ ఇది. ఎ 13 అనే వర్కింగ్ టైటిల్ తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. తెలుగు హిందీ భాషల్లో ఏక కాలంలో రూపొందనున్న ద్విభాషా చిత్రమిది. ఐదు భాషల్లో పాన్ ఇండియా మూవీగా దీన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఏయిర్ మార్షల్స్ కి సంబంధించిన కథగా దేశ భక్తి నేపథ్యంలో అత్యంత భారీ స్థాయిలో తెరపైకి తీసుకురాబోతున్నారు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అభినందన్ వర్ధమాన్ సంఘటన స్ఫూర్తిగా ఈ మూవీ వుంటుందని తెలుస్తోంది.ఇదిలా వుంటే ఇందులో వరుణ్ తేజ్ కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ మానుషీ చిల్లర్ ని చిత్ర బృందం ఎంపిక చేసినట్టుగా తెలిసింది. ప్రస్తుతం లండన్ లో ప్రవీణ్ సత్తారు మూవీ షూటింగ్ లో వున్న వరుణ్ తేజ్ త్వరలోనే తన ఎ 13 ని సెట్స్ పైకి తీసుళ్లనున్నాడని తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన మరిన్ని వివరాలు బయటికి రానున్నాయని తెలిసింది.

# ఆ ఫ్రాంచైజీలకు వారిపై ఎంత నమ్మకమో..!

కొచ్చి వేదికగా డిసెంబర్ 23న జరుగబోయే ఐపీఎల్ 2023 సీజన్ మినీ వేలం కోసం ఇప్పటి నుంచే సన్నాహకాలు మొదలయ్యాయి. వేలంలో ప్రక్రియలో భాగంగా ఆటగాళ్లను అట్టిపెట్టుకుని, వదిలించుకునే ప్రాసెస్ రెండు రోజుల కిందటే (నవంబర్ 15) పూర్తయ్యింది.ఇక మిగిలింది మినీ వేలం ప్రక్రియ మాత్రమే. వచ్చే నెలలో జరిగే ఈ తంతులో ఆయా ఫ్రాంచైజీలు వదులుకున్న ఆటగాళ్లతో పాటు కొత్త ఆటగాళ్లు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఐపీఎల్ 16వ ఎడిషన్ భారత్ వేదికగా 2023 మార్చి 20-మే 28 మధ్యలో జరుగనున్న విషయం తెలిసిందే. దాదాపు రెండు నెలల పాటు సాగే ఈ సీజన్‌లో మొత్తం 74 మ్యాచ్‌లు జరుగనున్నాయి.ఇదిలా ఉంటే, గత సీజన్‌లో ఆశించిన మేరకు రాణించలేకపోయినా కొందరు ఆటగాళ్లను ఆయా ఫ్రాంచైజీలు అట్టిపెట్టుకోవడం విశేషం. 2022 సీజన్‌లో దారుణంగా విఫలమైన వెంకటేశ్ అయ్యర్ (కేకేఆర్), సునీల్ నరైన్ (కేకేఆర్), మాథ్యూ వేడ్ (గుజరాత్ టైటాన్స్), షారుఖ్ ఖాన్ (పంజాబ్ కింగ్స్), రియాన్ పరాగ్ (రాజస్థాన్ రాయల్స్)లపై సంబంధిత ఫ్రాంచైజీలు పూర్తి నమ్మకంతో వారిని కొనసాగించేందుకు సుముఖత వ్యక్తం చేశాయి.గత రెండు సీజన్లుగా కేకేఆర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న వెంకటేశ్ అయ్యర్, 2021 సీజన్‌లో అద్భుతాలు చేసినప్పటికీ.. గత సీజన్‌లో దారుణంగా విఫలమయ్యాడు. 2022 సీజన్‌లో అతనాడిన 12 మ్యాచ్‌ల్లో 107.69 స్ట్రయిక్ రేట్‌తో కేవలం 182 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక హాఫ్ సెంచరీ ఉంది. పార్ట్ టైమ్ ఆల్‌రౌండర్ అయిన అయ్యర్ సీజన్ మొత్తంలో ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయాడు.సునీల్ నరైన్ విషయానికొస్తే.. కేకేఆర్‌కే ప్రాతినిధ్యం వహించే ఈ విండీస్ ఆల్‌రౌండర్ గత సీజన్‌లో దారుణంగా నిరాశపరిచాడు. 2022 సీజన్‌లో అతను ఆడిన 14 మ్యాచ్‌ల్లో కేవలం 71 పరుగులు మాత్రమే చేసి, 9 వికెట్లు పడగొట్టాడు.11 ఏళ్ల తర్వాత ఐపీఎల్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన ఆసీస్ వికెట్‌కీపర్ మాథ్యూ వేడ్.. 2022 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ సీజన్‌లో మొత్తం 10 మ్యాచ్‌లు ఆడిన వేడ్.. 113.77 స్ట్రయిక్ రేట్‌తో కేవలం 157 పరుగులు మాత్రమే చేశాడు. వేడ్‌కు 2011 ఐపీఎల్ సీజన్‌లో ఏమంత మెరుగైన రికార్డు లేదు. ఆ సీజన్‌లో 3 మ్యాచ్‌లు ఆడిన అతను 66.66 స్ట్రయిక్ రేట్‌తో కేవలం 22 పరుగులు మాత్రమే చేశాడు.2022 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ ఏకంగా 9 కోట్లు పెట్టి దక్కించుకున్న షారుఖ్ ఖాన్.. గత సీజన్‌లో 8 మ్యాచ్‌లు ఆడి 108 స్ట్రయిక్ రేట్‌తో కేవలం 117 పరుగులు మాత్రమే చేసి ఫ్రాంచైజీ అతనిపై పెట్టుకున్న ఆశలను అడియాశలు చేశాడు.అండర్-19 వరల్డ్‌కప్ ద్వారా వెలుగులోకి వచ్చి 2019 సీజన్‌లో ఐపీఎల్ అరంగేట్రం చేసిన రియాన్ పరాగ్, గత సీజన్‌లో రాజస్తాన్ రాయల్స్ తరఫున ఘోరంగా విఫలమయ్యాడు. ఆ సీజన్‌లో 17 మ్యాచ్‌లు ఆడిన పరాగ్ 138. 64 స్ట్రయిక్ రేట్‌తో కేవలం 183 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్‌లో ఒక్క వికెట్ దక్కించుకున్నాడు.పై పేర్కొన్న ఐదుగురు ఆటగాళ్లు గత సీజన్‌లో అట్టర్ ఫ్లాప్ అయినప్పటికీ.. సంబంధిత జట్లు వారిపై విశ్వాసం వ్యక్తం చేసి మరో అవకాశాన్ని ఇచ్చాయి. ముఖ్యంగా భారీ ధర పెట్టి సొంతం చేసుకున్న షారుఖ్ ఖాన్, సునీల్ నరైన్, వెంకటేశ్ అయ్యర్, రియాన్ పరాగ్‌లను వారి ఫ్రాంచైజీలు రిలీజ్ చేయకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190